

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

కాకినాడ జిల్లా
కోనసీమ జిల్లా
తూర్పు గోదావరి జిల్లా
అల్లూరి సీతారామరాజు జిల్లా

బుధవారం,8 అక్టోబర్ 2025

8 పేజీలు

## యూరియా,నీటి కొరత లేకుండా
# చర్యలు చేపట్టాలి



**కాకినాడ,మేజర్‌న్యూస్ :** ప్రస్తుతం సాగులో ఉన్న ఖరీఫ్ పంటలకు యూరియా,నీటికొరత లేకుండాచర్యలుచేపట్టాలని ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం అధికారులను కోరింది. మంగళవారం ఉమ్మడితూర్పుగోదావరి జిల్లాపరిషత్‌సర్వసభ్య సమావేశం కాకినాడలోని జిఎంసీ బాలయోగి జడ్పీ సమావేశ మందిరంలో జిల్లాపరిషత్ చైర్మన్ విప్పర్తి వేణుగోపాలరావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ప్రభుత్వ విప్ దాట్ల సుబ్బరాజు, రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్రబోస్, శాసనమండలి సభ్యులు సోము వీర్రాజు, అనంత సత్య ఉదయ భాస్కర్, పేరాబత్తుల రాజశేఖరం, కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి, రంపచోడవరం ఐటీడీఏ పీవో బి.స్మరన్ రాజ్, తూర్పుగోదావరి జిల్లా డీఆర్వోటీ.సీతారామమూర్తి,డా. బీ.ఆర్. అంబేడ్కర్ కోనసీమ జిల్లా డీఆర్వో కె.మాధవి, జగ్గంపేట, అనపర్తి ఎమ్మెల్యేలు జ్యోతుల నెహ్రూ, నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, జిల్లా పరిషత్ సీఈఓ వీవీవీఎస్ లక్ష్మణ రావు, జడ్పీటిసి సభ్యులు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.సమావేశంలోతొలుతసోమవారం అనారోగ్యంతో మరణించిన కాకినాడ యంపిడిఓ బి.కృష్ణ గోపాల్ అకాల మృతికి సంతాపంగా సభ రెండు నిమిషాలు మౌనం పాటించి,ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి ప్రకటించింది. అనంతరం జడ్పీ చైర్మన్ అజెండా చర్చను ప్రారంభిస్తుండగా,ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రయివేట్ సంస్థలకు అప్పగించడం వల్ల పేద విద్యార్థులకు వైద్య విద్య, నిరుపేదలకు వైద్య సహాయం దూరమౌతాయని ఆందోళన వ్యక్తం చేస్తూ,ఈఅంశంలో రాష్ట్ర ప్రభుత్వం గైకొన్న నిర్ణయాన్ని రద్దు చేయాలని సభ తీర్మానం చేయాలని వైఎస్ఆర్సిపీ జడ్పీటీసి సభ్యులు డిమాండు చేశారు.ఈఅంశంపై ఇప్పటికే రాష్ట్ర శాసన సభ, శాసన మండళ్లలో చర్చ జరిగి ప్రభుత్వం వివరణ ఇచ్చిన దృష్ట్యా జడ్పీ సమావేశంలో చర్చ అవసరం లేదని కూటమి పార్టీల ప్రజాప్రతినిధులు అందుకు వ్యతిరేకించగా, వైసీసీ ప్రజాప్రతినిధులు నిరసన ప్రకటిస్తూ సభ నుండి వాకవుట్ చేసారు. జడ్పీ చైర్మన్ వేణుగోపాలరావు వారికి నచ్చజెప్పి సభకు తిరిగి ఆహ్వానించి వైద్య కళాశాలల అంశంపై చర్చకు అనుమతించారు. పిపిపి విధానం పేరుతో వైద్య కళాశాలలను ప్రయివేట్ సంస్థల పరం చేయడం వల్ల పేద విద్యార్థులకు వైద్య విద్య అందుబాటులో ఉండదని, ఎస్సి, ఎస్టీ,బిసిలకు సీట్లు, ఉద్యోగ నియామకాల్లో రిజర్వేషన్లు అమలుకావని వైసీపీ పార్టీ

- తరువాయి 2లో..

## జిఎస్టీ తగ్గింపుతో పేద, మధ్య తరగతి వర్గాలకు సూపర్ గిఫ్ట్
### ఇచ్చిన కూటమి ప్రభుత్వం



**– శాసనసభ్యులు వనమాడి కొండబాబు**

**కాకినాడ,మేజర్‌న్యూస్ :** జిఎస్టీ తగ్గింపుతో పేద, మధ్య తరగతి వర్గాలకుకూటమి ప్రభుత్వం సూపర్‌గిఫ్ట్ వచ్చిందని, కొత్త జీఎస్టీ విధానం అమలుతో నిత్యావసర సరుకుల ధరలు తగ్గి, సాధారణ ప్రజల జీవనంలో ఊరట కలుగుతోందని కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు పేర్కొన్నారు. స్థానిక మెయిన్ రోడ్ నందు సూపర్ జీఎస్టీ – సూపర్ సేవింగ్స్ కార్యక్రమం నిర్వహించి గత ప్రభుత్వ కాలంలోఉన్నధరలను ప్రస్తుత కూటమి ప్రభుత్వం ప్రవేశ పెట్టిన జీఎస్టీ 2.0 విధానం తర్వాత

- తరువాయి 2లో..





## మంత్రి సుభాష్ సమక్షంలో
# టిడిపి గూటికి చేరిన వైసీపీ నాయకులు

**– పార్టీలోకి సాదరంగా ఆహ్వానించిన మంత్రి సుభాష్**
**– కూటమి ప్రభుత్వ హయాంలోనే బీసీలకు పెద్ద పీట : మంత్రి**

**రామచంద్రపురం,మేజర్‌న్యూస్ :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రామచంద్రపురం నియోజవర్గంలోని ఆదివారపుపేటకు చెందిన వైసీపీ ఎంపీటీసీ, గ్రామ కన్వినర్, ఇతర వైస్సార్సీపీ నాయకులు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి సుభాష్ సమక్షంలో టిడిపి పార్టీలోకి చేరారు. వీరందరినీ మంత్రి సుభాష్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యంలు పార్టీ కండువా కప్పి సాధరంగా ఆహ్వానించారు. టిడిపిలో చేరిన వారిలో ఆదివారపుపేట వైసిపి ఎంపీటీసీ బల్ల సుధాకర్ రావు, గ్రామ కన్వీనర్ అల్లక భాస్కరరావు, పంచాయతీ వార్డు మెంబర్ యర్రా సత్తిబాబు, పిచ్చుక వీరభద్రరావు, మచ్చ వెంకటేశులు, ఉప్పు గంగాధరం, నక్కిన చంద్రరావు, ఏడెళ్ల శ్రీను, వరప్రసాద్ తో పాటు 20 మందికి పైగా తెలుగుదేశం పార్టీలో చేరారు. కూటమి ప్రభుత్వంపై, మంత్రి సుభాష్ నియోజవర్గంలో చేస్తున్న అభివృద్ధి, సామాజిక సేవా కార్యక్రమాలకు ఆకర్షితులమై వైసిపి పార్టీని వీడి తెలుగుదేశంలో చేరామన్నారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ హయాంలోనే అభివృద్ధి సంక్షేమం సమపాళ్ళలో జరుగుతుందని విశ్వసించి,

- తరువాయి 2లో..

## కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

**-వైద్య సేవల నాణ్యతపై ఆరా**
**-రోగులకు మెరుగైన వైద్యం అంది తీరాల్సిందే : కలెక్టర్ కీర్తి**



**రాజమహేంద్రవరం, మేజర్‌న్యూస్ :** జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి మంగళవారం మధ్యాహ్నం సమయంలో జి అండ్‌టి రోడ్డులోని ప్రభుత్వ సాధారణ ఆస్పత్రిని సందర్శించారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలో అందిస్తున్న వైద్య సేవల నాణ్యతపై కలెక్టర్ ఆరా తీశారు. పలు వార్డులు, పరికరాలు, రికార్డులు పరిశీలించారు. మందుల నిల్వలు, పరీక్షల నిర్వహణ, అవుట్ పేషెంట్ రిజిస్ట్రేషన్ విధానాలపై వివరాలు తెలుసుకున్నారు. రోగులకు అందిస్తున్న సేవలపై సవివరంగా చర్చించి, ఎటువంటి రాజీ లేకుండా మెరుగైన వైద్య సేవలు అందించాలంటూ కలెక్టర్ కీర్తి చేకూరి సూచించారు. రోగులు వైద్య పరీక్షల కోసం

- తరువాయి 2లో..

# యూరియా, నీటి కొరత లేకుండా చర్యలు చేపట్టాలి

మొదటిపేజీ తరువాయి

ప్రజాప్రతినిధులు వ్యతిరేకత వ్యక్తం చేయగా, నిధుల కొరతను అధిగమించి మెరుగైన వైద్య విద్య, వైద్య సేవలను సత్వరం పేదలకు అందుబాటులోకి తెచ్చేందు పిపిపి విధానం అవసరమని కూటమి పార్టీల ప్రజాప్రతినిధులు సమర్థించారు. ఈ దశలో వైద్య కళాశాలలను పిపిపి విధానంలో అప్పగింతను రద్దు చేయాలని జడ్పి చైర్మన్ ప్రవేశపెట్టిన తీర్మానం మెజారిటీ సభ్యుల సమర్థనతో ఆమోదం పొందింది.అనంతరం జరిగిన అంజెండా అంశాల చర్చలో వ్యవసాయం, ఇరిగేషన్, గిరిజన సంక్షేమం, వైద్యం, ఉపాధి హామీ తదితర అంశాలపై సభ్యులు రైతులు, ప్రజల సమస్యల పరిష్కారంపై సర్వసభ్య సమావేశం విస్తృతంగా చర్చించింది. యూరియా వినియోగం తగ్గించడం, ఖర్చు తగ్గించే నానో యూరియా వినియోగంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేసిన సూచనలపై రైతులకు సమగ్ర అవగాహన కల్పించాలని సభ్యులు సూచించారు. అలాగే ఎరువుల బ్లాక్ మార్కెంగ్ కు పాల్పడే డీలర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

ఇరిగేషన్ అంశం చర్చలో ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో ఈ ఖరీఫ్ లో 4.79 లక్షల ఎకరాల్లో రైతులు పంటల సాగు చేపట్టగా, ఇప్పటి వరకూ 60 టియంసిలు నీరు సరఫరా చేయడం జరిగిందని, ప్రస్తుతం గోదావరిలో చేరిన సర్ప్లస్ నీటిని 1300 క్యూసెక్కుల స్థాయిలో సరఫరా చేస్తున్నామని, సీలేరు జలాలను కూడా అగ్మెంట్ చేస్తామని ఇరిగేషన్ అధికారులు తెలిపారు. సాగునీటి వ్యవస్థల పటిష్టీకరణ, బ్యారేజి రిపేర్లు, పంపిణీ కాల్వల నిర్వహణకు వివిధ నిధులతో చేపట్టిన పనులను సభ్యులకు వివరించారు. గోకవరం, కోరుకొండ, రాజానగరం మండలాలు ఎక్కడో దూరంగా ఉన్న అమలాపురం ఇరిగేషన్ డివిజన్ పరిధిలో ఉండటం వల్ల అధికారుల పర్యవేక్షణకు, రైతుల సమస్యల పరిష్కారానికి తీవ్ర అసౌకర్యంగా ఉన్నందున, ఈ మండలాలను హెడ్ వర్క్స్ డివిజన్ పరిధిలోకి మార్చాలని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ చేసిన ప్రతిపాదనకు సభ ఆమోదం తెలిపి, ఈ మేరకు ఈ.ఎన్.సి.ని కోరేందుకు నిర్ణయించింది.

గిరిజన సంక్షేమం అంశంపై చర్చలో గిరిజనుల సమస్యల పరిష్కారానికి ప్రతి మూడు నెలల కొకసారి ఐటిడిఏ పాలక మండలి సమావేశాలు నిర్వహించాలని ఏజెన్సీ ప్రాంత జడ్పిటీసీలు కోరగా, అందుకు ఐటిడిఏ పిఓ స్మరన్ రాజ్ అంగీకరించారు. ప్రభుత్వ కార్యక్రమాలలో స్థానిక సంస్థల సభ్యులకు ప్రోటోకాల్ మర్యాదలను అధికారులు తప్పనిసరిగా పాటించాలని జడ్పీ చైర్మన్ ప్రవేశపెట్టిన తీర్మానాన్ని సభ ఏకగ్రీవంగా ఆమోదించింది. హాస్టళ్లలో పిల్లల భద్రతకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని, హాస్టళ్లు, పాఠశాలలను జడ్పిటీసీలు తనిఖీ చేసేందుకు అనుమతించాలని సభ్యులు ఐటిడిఏ పిఓ ను కోరారు.

వైద్య ఆరోగ్య సమీక్షలో ఇటీవల తుని ఏరియా ఆసుపత్రిలో ప్రసవించిన మహిళ మృతి చెందిన సంఘటనకు దారితీసిన పరిస్థితులు, నిర్లక్ష్యంగా వ్యవహించిన వారిపైన చర్యలు చేపట్టాలని తొండంగి జడ్పిటిసి కోరగా, ఈ అంశంపై కాకినాడ జిజిహెచ్ వైద్యులతో విచారణ జరిపిస్తున్నామని, బాధ్యులైన వారిపై తగిన చర్యలు చేపడతామని జిల్లా కలెక్టర్ తెలియజేశారు. ఐనవిల్లి మండలంలో 2 బ్రాందీ షాపులు అనుమతించగా, పుట్టగొడుగుల్లా విస్తరించి, అక్రమ మద్యం విక్రయాలు జరుపుతున్న 102 బెల్ట్ షాపులను నియంత్రించి విద్యార్థులు, మహిళలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు తొలగించాలని జడ్పిటిసి కోరారు.తదుపరి సభను ముగిస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి ఫలవంతమైన చర్చకు సహకరించిన సభ్యులకు, అధికారులకు జడ్పి చైర్మన్ విపర్తి వేణుగోపాలరావు ధన్యవాదాలు తెలిపి సమిష్టిగా జిల్లా అభివృద్ధికి కృషి చేద్దామన్నారు.

# సాంఘిక సంక్షేమ వసతి గృహాల ఆకస్మిక తనిఖీ

– జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి

**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి మంగళవారం రాత్రి ఆర్ట్స్ కళాశాల వద్ద ఉన్న సాంఘిక సంక్షేమ వసతి గృహాలను ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది. ఈ తనిఖీ సమయం లో వసతి గృహాల్లో విద్యార్థులకు ఉన్న సౌకర్యాలు, బోధన పరిస్థితులు, మరియు వసతిలో విద్యార్థుల భద్రతా అంశాలను పరిశీలించి, వారి నుంచి వివరాలు తెలుసుకోవడం జరిగింది. తనిఖీ సమయంలో విద్యార్థులు కలెక్టర్ దృష్టికి కొన్ని సమస్యలను తీసుకుని రావడం జరిగింది. ముఖ్యంగా, టాయిలెట్ల నిర్వహణ, తల్లికి వందనం జమ కాకపోవడం, బుక్స్ మరియు పాఠ్యసామగ్రి సంబంధిత అంశాలు, అలాగే వసతి గృహాల్లో ఇతర సౌకర్యాల సమస్యలు విద్యార్థుల ద్వారా వివరించడం జరిగింది. ఈ అంశాలను గుర్తించి, సమస్యల పరిష్కారం కోసం తక్షణ చర్యలు తీసుకోవడం ప్రారంభమయ్యాయని కలెక్టర్ కీర్తి చేకూరి తెలిపారు. విద్యార్థుల సమస్యలను సమగ్రంగా పరిష్కరించ డానికి, కలెక్టర్ ఆదేశాల మేరకు సంబంధిత సంక్షేమ శాఖల అధికారులతో సమావేశాలు నిర్వహించ బడతాయన్నారు. ఈ సమావేశాల ద్వారా వసతిగృహాల్లోని సౌకర్యాలను మరింత మెరుగుపరిచే



విధంగా, విద్యార్థుల అవసరాలను ముందుగా చూడటం, సమస్యలకు తక్షణ పరిష్కారం అందించడం లక్ష్యంగా ప్రతిపాదనలు సిద్ధం చెయ్యాలనీ ఆదేశించడం జరిగింది. ఆమేరకు వివరాలతో రావాలని జిల్లా కలెక్టర్ తెలియచేశారు.

# ప్రతి కార్యకర్త కుటుంబాన్ని ఆదుకుంటాం

– రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్

– మృతి చెందిన టిడిపి పార్టీ కుటుంబ సభ్యునికి రూ.5 లక్షల ప్రమాద బీమా

**రామచంద్రపురం,మేజర్న్యూస్ :** రామచంద్రపురంకు చెందిన తెలుగుదేశంపార్టీ కార్యకర్త ఇటీవల అకాల మరణం చెందినపవన్ సాయి కుమార్ సిద్ధనాటి కుటుంబానికి తెలుగుదేశం పార్టీ కార్యకర్తల సంక్షేమ విభాగం నుంచి మంజూరైన రూ.5 లక్షల చెక్కును రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ బాధిత కుటుంబ సభ్యులకు అందించారు. కార్యకర్తల సంక్షేమం కోసం దేశంలో ఏ పార్టీ అందించని విధంగా రూ.5 లక్షల బీమాను తెలుగుదేశం పార్టీ అందిస్తుందని మంత్రి సుభాష్ అన్నారు. రాష్ట్రంలో కోటి మందికి పైగా తెలుగుదేశం పార్టీ కు రికార్డు స్థాయిలో సభ్యత్వాలు నమోదయ్యాయి అన్నారు. పార్టీ కోసం పనిచేసిన కార్యకర్తలను ఏనాడు విస్మరించబోమని, మృతి చెందిన వారి కుటుంబాలకు పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. కార్యకర్తల సంక్షేమం కోసం ప్రత్యేక శ్రద్ధతో ఇన్సూరెన్స్ బీమాను అమలు చేస్తున్న మంత్రి నారా లోకేష్ కృషి, కార్యకర్తల పట్ల ఉన్న అంకితభావం అభినందనీయం



అన్నారు. చెక్కు అందించిన అనంతరం ఆ కుటుంబానికి ఓదార్పు చెప్పి, పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందని భరోసా కల్పించారు. మంత్రి సుభాష్ వెంట కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం, బాధిత కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు.

## జీఎస్టీ తగ్గింపుతో పేద, మధ్య తరగతి వర్గాలకు సూపర్ గిఫ్ట్ ఇచ్చిన కూటమి ప్రభుత్వం

మొదటిపేజీ తరువాయి

వస్తువులు లభిస్తున్న ధరలతో పోల్చి ప్రజలకు వివరించి కరపత్రాలను అందచేసారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ కొత్త జీఎస్టీ విధానం అమలుతో నిత్యావసర సరుకుల ధరలు తగ్గి, సాధారణ ప్రజల జీవనంలో ఊరట కలుగుతోందని, జీఎస్టీ సంస్కరణకు దేశంలో మద్దతిచ్చిన మొదటి రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని, జీఎస్టీ తగ్గింపుతో వ్యాపారులకు అమ్మకాలు పెరిగాయని, ప్రతి సామాన్య కుటుంబానికి 15,000 వేల రూపాయలు ఆదా జరుగుతుందని, రోజువారి ఉపయోగించే ప్రతి వస్తువుపై జీఎస్టి తగ్గించడం జరిగిందని, ప్రజలందరూ ఈ జీఎస్టీ 2.0 ద్వారా అందుతున్న లాభాలను వినియోగించుకోవాలని, అలాగే ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తున్న కూటమి ప్రభుత్వానికి అండగా నిలవాలని ఆయన కోరారు.

ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు మల్లి పూడి వీరు, గ్రంధి నారాయణరావు, బచ్చు శేఖర్, గదుల సాయిబాబా, చింతలపూడి రవి, దంగేటి సతీష్, పంతాడి రాజు, నల్లూరి శ్రీనివాస్, ఎ.వి.డి. మెంటరావు, అమన్ జైన్, అమలకంటి బలరాం, రెడ్డన్న సత్తిబాబు, కోడూరు పెద్ద, పసుపులేటి వెంకటేశ్వరరావు, పొంగ బుజ్జి, గోపిశెట్టి బూరయ్య, బంగారు సత్యనారాయణ, అద్దేపల్లి గంగరాజు, ఎరిపిల్లి రాము, పల్లా సురేష్, మూగు రాజు, మేడిశెట్టి చిన్ని, పాలిక నాని, తాళ్లూరి కనకరాజు, సాగర్, పిల్ల లక్ష్మీ ప్రసన్న, ముత్యాల రాణి, చూడుపిల్లి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి సుభాష్ సమక్షంలో టిడిపి గూటికి చేరిన వైసీపీ నాయకులు

మొదటిపేజీ తరువాయి

సీఎం చంద్రబాబుపై అపారమైన నమ్మకంతో పార్టీలోకి రావడం సంతోషకరమన్నారు. ఆదివారంపేటలో ఉన్న చేనేత కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ, చేనేత రంగానికి పూర్వ వైభవం తీసుకొస్తానని అన్నారు. కూటమి ప్రభుత్వం చేనేత కార్మికులకు ఇచ్చిన హామీలు నెరవేరుస్తున్నా మన్నారు. గత వైసిపి ప్రభుత్వం బీసీల నడ్డి విరిచిందని వారికోసం ఉద్దేశించిన ఆదరణ పథకాన్ని ఎత్తివేసిందని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రూ.1000 కోట్లతో ఆదరణ పథకాన్ని తిరిగి పునః ప్రారంభించా మన్నారు.

బీసీలకు సంబంధించిన అన్ని పథకాలు ఎత్తివేసి వైసిపి అత్యంత హేయంగా పాలించిందన్నారు. కూటమి ప్రభుత్వం బీసీలకు అండగా ఉండి, వారి అభివృద్ధికి పెద్దపీట వేసి వేశామన్నారు. హామీల్లో భాగంగా మగ్గం ఉన్న ప్రతి చేనేత కార్మికుడికి రూ. 25 వేలు అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షులు చందకన్న బాబులు, కొండా పూర్ణచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

మొదటిపేజీ తరువాయి

బయటకు వెళ్లే పరిస్థితి లేకుండా అన్ని సౌకర్యాలు ఆస్పత్రిలోనే ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఖాళీగా ఉన్న వైద్యాధికారుల పోస్టులను త్వరలోనే భర్తీ చేస్తామని తెలిపారు. ఆస్పత్రి ప్రాంగణంలో పరిశుభ్రతను మెరుగుపరచాలని, రోజువారీ పరిశీలనతో పారిశుద్ధ్యంపై నిరంతర పర్యవేక్షణ చేయాలని అధికారులను ఆదేశించారు.

ఆసుపత్రికి కావలసిన సౌకర్యాలు, మౌలిక వసతులు కల్పన పై తగిన ప్రతిపాదనలు సిద్ధం చెయ్యాలని ఆదేశించారు. అనంతరం జి జి ఆవరణలో నూతనంగా నిర్మిస్తున్న భవనాల నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ తనిఖీలో జీజీహెచ్ ఇన్చార్జి సూపరింటెండెంట్ బి. సౌభాగ్యలక్ష్మి, జీజీహెచ్ స్పెషల్ ఆఫీసర్ ఎస్. భాస్కర్ రెడ్డి, ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులకు జీఎస్టీపై అవగాహన

**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు జీఎస్టీ2.0 పై అధ్యాపకులు అవగాహన కల్పించారు. జిల్లా వృత్తి విద్య శాఖ అధికారి ఆదేశాల మేరకు కళాశాల ప్రిన్సిపాల్ బల్లంకి శ్రీనివాసరావుఆధ్వర్యంలో ఆర్థిక శాస్త్ర అధ్యాపకులు సుబ్బారావు జీఎస్టీ వల్ల ఉపయోగాలు, ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న ఆర్థిక ప్రయోజనాలపై విద్యార్థులకు విపులంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక సిబ్బంది ఉన్నారు.

# సిబిఎస్ఈ జాతీయ స్థాయి ఫెన్సింగ్ ఛాంపియన్ షిప్‌లో నల్లమిల్లి శేషు రిషిత్ రెడ్డికి కాంస్య పతకం






**కాకినాడ, మేజర్ న్యూస్ :** సిబిఎస్ఈ నేషనల్ ఫెన్సింగ్ ఛాంపియన్‌షిప్ 2025-26 మొట్టమొదటిసారిగా రుద్రపూర్, ఉత్తరాఖండ్‌లో సెప్టెంబర్ 30 నుండి అక్టోబర్ 3వ తారీఖు నిర్వహించింది ఇందులో జూనియర్ మెన్స్ విభాగంలో ఝుఎవతీ, జుజూవవ, ఖీశీఅశ్రీ, జూనియర్ ఉమెన్స్ విభాగంలో ఝుఎవతీ, జుజూవవ, ఖీశీఅశ్రీ, సబ్ జూనియర్ మెన్స్ విభాగంలో ఝుఎవతీ, జుజూవవ, ఖీశీఅశ్రీ, సబ్ జూనియర్ ఉమెన్స్ విభాగంలో ఝుఎవతీ, జుజూవవ, ఖీశీఅశ్రీ, కేడెట్ మెన్ విభాగంలో ఝుఎవతీ, జుజూవవ, ఖీశీఅశ్రీ కేడెట్ ఉమెన్ విభాగంలో ఝుఎవతీ, జుజూవవ, ఖీశీఅశ్రీ 1400 మంది పాల్గొన్నారు. దీనికి ముఖ్య అతిధులుగా ఉత్తరాఖండ్ స్పోర్ట్స్ మినిష్టర్ రేఖా ఆర్యా మరియు జాతీయ ఫెన్సింగ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ రాజీవ్ మెహతా విచ్చేసారు. సబ్ జూనియర్ మెన్స్ ఝుఎవతీ విభాగంలో జాతీయ స్థాయిలో లక్ష్యా ఇంటర్నేషనల్ స్కూల్, కాకినాడ మాస్టర్ నల్లమిల్లి శేషు రిషిత్ రెడ్డి మూడవ స్థానంలో నిలిచి కాంస్య పతకమును కైవసం చేసుకోవడం జరిగింది. శేషు రిషిత్ రెడ్డి మొదటి రెండు స్థానాలకు గట్టి పోటీని ఇవ్వడం జరిగింది. రెండవ స్థానానికి కేవలం 1 మార్కు తేడాతో 3 స్థానాన్ని కైవసం చేసుకోవడం జరిగింది. ఈ సందర్భముగా నేషనల్ ఫెన్సింగ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ రాజీవ్ మెహతా మాట్లాడుతూ సీబీఎస్ఈ జాతీయ స్థాయి ఫెన్సింగ్‌లో మొట్టమొదటిసారిగా ఆంధ్రా నుంచి మంచి పోటీ ఇవ్వడం జరిగిందని తెలియజేసారు. కాంస్య పతకం గెలుచుకున్న శేషు రిషిత్ రెడ్డిని అభినందించి ఆంధ్రరాష్ట్రాన్ని జాతీయ స్థాయిలో నిలబెట్టినందుకు కొనియాడారు. అంతేకాకుండా ఆంధ్రరాష్ట్రం పేరు ఒలంపిక్స్‌లో కూడా నిలిచేలా చేయాలని మరింత తర్ఫీదు పొందాలని తెలియజేసారు.

ఈ సందర్భంగా ట్రైనర్ సతీష్‌కి ప్రత్యేక అభినందనలు తెలియజేసారు. ఆదిత్య విద్యా సంస్థల అధినేత డా॥ నల్లమిల్లి శేషారెడ్డి మాట్లాడుతూ జాతీయ స్థాయిలో కాంస్య పతకమును కైవసం చేసుకున్న శేషురిషిత్ రెడ్డిని అభినందించారు. లక్ష్యా ఇంటర్నేషనల్ స్కూల్ అధినేత డా॥ సుగుణా రెడ్డికి ప్రత్యేక అభినందనలు తెలియజేసారు. లక్ష్యా ఇంటర్నేషనల్ స్కూల్ ప్రిన్సిపల్ వందనా బొహరాని ట్రైనర్ సతీష్‌ని, బేబిరెడ్డిని, లక్ష్యా స్కూల్‌ని జాతీయ స్థాయిలో నిలబెట్టినందుకు కొనియాడారు.

## సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్‌పై అవగాహన సదస్సు



చింతూరు, మేజర్ న్యూస్ : స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వాణిజ్యశాస్త్ర విభాగం మరియు అర్థశాస్త్ర విభాగాల ఆధ్వర్యంలో 'సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్' పై అవగాహన సదస్సు నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా. కె.రత్నమాణిక్యం తెలియజేశారు. ఈ కార్యక్రమానికి జీఎస్టీ పరిశీలకులుగా నియమించబడిన ఎస్.అమరేశ్వర రావు - చింతూరు, ఆర్. సుబ్బారెడ్డి - మారేడుమిల్లి, కేస్.వి.ఏ.ఎస్.ఆనంద్ - ఎటపాక, బి.సత్యనారాయణ - వి.ఆర్.పురం మండలాలకు ముఖ్య అతిథులుగా విచ్చేశారు. కలెక్టరేట్ వారి ఆదేశాల మేరకు పన్నుల వ్యవస్థలో పౌరుల పాత్ర, జీఎస్టీ యొక్క ఆవశ్యకతను గురించి విద్యార్థులకు స్పష్టంగా వివరించారు. దేశా అభివృద్ధికి పన్నుల చెల్లింపు ఎంత కీలకమో తెలియజేశారు. కళాశాల ప్రిన్సిపాల్ విద్యార్థినీ విద్యార్థుల ఉద్దేశించి మాట్లాడుతూ జీఎస్టీ 2.0 సంస్కరణల వలన వినియోగదారులకు కలిగే ప్రయోజనాలను, జీఎస్టీ 2.0లో వివిధ స్లాబ్స్, వస్తు, సేవల పన్ను రేట్లు, ప్రభుత్వం భరించే ఆర్థిక భారం, వస్తువుల అమ్మకాలు, కొనుగోళ్లు, ఉపాధి కల్పన మొదలగు అంశాలపై విశ్లేషణాత్మకంగా విద్యార్థులకు అవగాహన కల్పించారు. కళాశాల వాణిజ్యశాస్త్ర విభాగాధిపతి జి.హారతి మాట్లాడుతూ జీఎస్టీ 2.0 వ్యవస్థలో వచ్చిన కొత్త నిబంధనలు, సాంకేతిక మార్పులు, వ్యాపార రంగంపై వాటి ప్రభావం గురించి వివరించారు. అర్థశాస్త్ర విభాగాధిపతి జి.వెంకట్రావు మాట్లాడుతూ జీఎస్టీ 2.0 తగ్గింపుపై వినియోగదారులకు లభించే విస్తృత ప్రయోజనాలను తెలియజేశారు. అనంతరం 'జీఎస్టీ 2.0 సంస్కరణలు -వినియోగదారులకు కలిగే ప్రయోజనాలు' అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆదివాసీ జేఏసీ కొత్తపల్లి గ్రామ పంచాయతీ కమిటీ ఎన్నిక ఏకగ్రీవం

**- అక్టోబర్ 13 ఆదివాసీ నిరుద్యోగులు ముట్టడికి తరలిరండి**

**చింతూరు, మేజర్ న్యూస్ :** అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజకవర్గం చింతూరు మండలం కొత్తపల్లి గ్రామ పంచాయతీలో కొత్తపల్లి గ్రామంలో మంగళవారం ఆదివాసి జేఏసీ మండల కమిటీ అధ్యక్షతన కొత్తపల్లి గ్రామ పంచాయతీ జేఏసీ అధ్యక్షుడిగా పైదా. సుబ్బయ్య, ఉపాధ్యక్షులు కరణం ప్రసాద్, ప్రధాన కార్యదర్శి ధూబి లక్ష్మయ్య, కార్యదర్శి బద్దెల ముత్తయ్య, ప్రసార కార్యదర్శిగా జల్లి లక్ష్మణ్, పంచాయతీ కమిటీ కమిటీ సభ్యులుగా దూబి రాము, మీడియం శేఖర్, దూబి లక్ష్మయ్య, సర్యం సురేష్, మీడియం శేఖర్, జెఏసీ చైర్మన్ లక్ష్మయ్య, సరియం సురేష్, పోడియం. లక్ష్మణ్, పంచాయితీ కమిటీ ఏకగ్రీవంగా ఎన్నిక జరిగింది. ఆదివాసీ జేఏసీ డివిజన్ చైర్మన్ మాట్లాడుతూ ఆదివాసీల సమస్యలపై అలాగే ఏజెన్సీలో ఆదివాసీ చట్టాలు హక్కులు, ఆదివాసీ నిరుద్యోగులు కోసం ఏజెన్సీ ప్రాంత ఉద్యోగ నియమాలు చట్టం వరకు ఆదివాసీ జేఏసీ ఉద్యమం తీవ్రతరం చేస్తాము అన్నారు. అలాగే అక్టోబర్ 13న నిరుద్యోగులు చేపట్టిన ఐటీడీ ఏ ముట్టటికి తరలిరావాలి అని పిలుపుని ఇచ్చారు. ఈ సమావేశంలో డివిజన్ వైస్ చైర్మన్ కారం సాయి, మండల ఆదివాసీ జేఏసీ చైర్మన్ పొడియం రామకృష్ణ, వైస్ చైర్మన్ కాకా.సీతరామయ్య, కారం.చంద్రయ్య, పేసా కమిటీ ఉపాధ్యక్షులు పైద వీరయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.



# జిల్లా పోలీసు కార్యాలయంలో వాల్మీకి జయంతి



**కాకినాడ, మేజర్ న్యూస్ :** వాల్మీకి జయంతి పురస్కరించుకొని కాకినాడ జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. జిల్లా ఎస్పీ బిందుమాధవ్ వాల్మీకి మహర్షి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పోలీసు అధికారులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ వాల్మీకి మహర్షి జీవితం, రచనలు మరియు సమాజానికి అందించిన సేవలపై విశేషంగా ప్రసంగించారు. అన్ని వర్గాల ప్రజలు వాల్మీకి మహర్షి ఆదర్శాలను అనుసరించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎఆర్ అడిషనల్ ఎస్పీ ఎస్.శ్రీనివాసరావు, స్పెషల్ బ్రాంచ్ డిఎస్పి కె.వి.సత్యనారాయణ, ఎఆర్ డిఎస్పి వి.శ్రీహరి రావు, జిల్లా పోలీస్ కార్యాలయం ఏవో ఎంఎస్ఎన్ మూర్తి, సిబ్బంది పాల్గొన్నారు.

# పశు వైద్య శిబిరాల ద్వారా రైతులకు అవగాహన



**- జిల్లా సహాయ సంచాలకులు డాక్టర్ కృష్ణమూర్తి**

**కాకినాడ రూరల్, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ నిర్వహించే పశువైద్య శిబిరాలు పాడి రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా సహాయ సంచాలకులు డాక్టర్ కృష్ణమూర్తి కాకినాడ రూరల్ తమ్మవరం గ్రామంలో పశు వైద్య శిబిరం కార్యక్రమాని ప్రారంభించినారు. డాక్టర్ కృష్ణమూర్తి లింగ నిర్ధారణ వీర్యం ప్రాముఖ్యతను రైతులకు వివారించారు. మరియు ఈ కార్యక్రమంలో గేదేలు -46 ఆవులు -28 వాటికి చికిత్స వాటికి అందించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కొండలరావు, డాక్టర్ అంబేద్కర్, డాక్టర్ సూరేష్ బాబు, డాక్టర్ కళ్యాణి, డాక్టర్ రాజలక్ష్మి మరియు గ్రామ సర్పంచ్ గొల్లపల్లి రామస్వామి, పంచాయితీ సెక్రటరీ వెంకటరత్నం మరియు జనసేన పార్టీ నాయకులు గొల్లపల్లి వెంకటరమణ, గొల్లపల్లి బాబి, గొల్లపల్లి వీరబాబు, టిడిపి నాయకులు గొల్లపల్లి త్రిమూర్తులు మరియు సర్పంచ్ కాదా సత్యనారాయణ, ఏహెచ్ఏలు మరియు గోపాలమిత్రాలు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
మీరు చందాదారులుగా చేరాలనుకుంటున్నారా..
సకాలంలో పేపరు అందడం లేదా...
సంప్రదించండి సెల్ : 9989800678
అతి తక్కువ ఖర్చుతో పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, ప్రారంభోత్సవం, శ్రద్ధాంజలి, పేరు మార్పు, లీగల్ ప్రకటనలకు, మీ కార్యక్రమాలకు సంబంధించిన వార్తలు ఏవైనా సరే
సంప్రదించండి. సెల్ : 9032209779

# మనువాదం నశించాలి - భారత రాజ్యాంగం వర్ధిల్లాలి

**- నినదించిన ప్రజా సంఘాల నేతలు**



**కాకినాడ, మేజర్ న్యూస్ :** భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బి.ఆర్. గవాయిపై మతోన్మాదుల దాడికి నిరసనగా మంగళవారం కాకినాడ అంబేద్కర్ విగ్రహం వద్ద రాజ్యాంగ పరిరక్షణ వేదిక ఆధ్వర్యంలో వివిధ ప్రజాసంఘాల నేతలు ఆందోళన చేపట్టారు.

ఈ సందర్భంగా రాజ్యాంగ పరిరక్షణ వేదిక కన్వీనర్ అయితాబత్తుల రామేశ్వరరావు, ప్రముఖ న్యాయవాది మహ్మద్ జవహర్ అలీ, సిపిఎం జిల్లా కార్యదర్శి కరణం ప్రసాదరావు, సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి జె.వెంకటేశ్వర్లు, యునైటెడ్ ఎస్సీ, ఎస్టీ ఫోరం నాయకులు మోతా కృష్ణమూర్తి, భయ్యా రాజేంద్ర కుమార్, బామ్ సెఫ్ నాయకులు కుమార్ బాబు, ఆర్పిఐ జిల్లా అధ్యక్షుడు నడిపల్లి వసంతరావు, ఆర్సిపిఐ నాయకులు సతీష్, దళిత సత్తా నాయకులు బచ్చుల కామేశ్వరరావు, జై భీం భారత్ పార్టీ నాయకులు ఏనుగుపల్లి కృష్ణ, బుద్ధ విహార్ కాశీ రామారావు, అడ్వకేట్ కాళీ తదితరులు మాట్లాడుతూ 2025 అక్టోబర్ 6వ తేదీ దేశ చరిత్రలో చీకటి రోజుగా నిలిచిపోతుందన్నారు. దేశంలో గత 11 సంవత్సరాలుగా అసహనం పెరిగిపోతుందన్నారు.

ఆర్ఎస్ఎస్ భావజాలం దేశ రాజ్యాంగానికి విరుద్ధంగా ఉండడం వల్ల ఈ రకమైన చర్యలు జరుగుతున్నాయని విమర్శించారు. అత్యున్నత స్థానంలో అణగారిన వర్గాల విద్యావంతులు కూర్చోవడాన్ని కొంతమంది చూడలేకపోతున్నారని ఎద్దేవా చేశారు. భారత రాజ్యాంగ లౌకిక ప్రజాస్వామ్య పునాదులను కాపాడుకోవడం నేటి పరిస్థితుల్లో ప్రతి భారతీయుడు కర్తవ్యమని తెలిపారు. దేశ సంపదను కార్పొరేట్లకు కట్టబెడుతున్న కేంద్రపాలకులు ప్రజలను విభజించే కుట్రలకు పాల్పడుతున్నారని విమర్శించారు. దాడికి పాల్పడిన రాకేష్ కిషోర్ అనే లాయర్‌ను అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని, భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలన్నారు. భిన్నత్వంలో ఏకత్వం అనే విశిష్టత కలిగిన భారతదేశంలో మనువాదానికి స్థానం లేదన్నారు. మానవత్వానిదే అంతిమ విజయం అని ప్రజలు నిరూపిస్తారన్నారు. ప్రజలంతా భారత రాజ్యాంగ హక్కుల పరిరక్షణకు, మతసామరస్యం కొరకు నిలబడాలని పిలుపు ఇచ్చారు. ధర్నాకి ముందుగా బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. దేశంలో రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, దేశ శ్రేయస్సు కోరుకునే ప్రతి ఒక్కరు ప్రధాన న్యాయమూర్తిపై జరిగిన దాడిని ఖండించాలని కోరుతున్నామన్నారు.

ఈ కార్యక్రమంలో ఆంధ్రా మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షుడు సిద్ధాంతపు కొండబాబు, యునైటెడ్ ఎస్సీ ఎస్టీ ఫోరం నాయకులు టి.నూకరాజు, మౌర్య, కాశి బాలయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కె.ఎస్. శ్రీనివాస్, కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మోర్త రాజశేఖర్ సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ జిల్లా కమిటీ సభ్యులు ఆర్.రాఘవులు, గుబ్బల ఆదినారాయణ, ఐఎఫ్టియు నాయకులు సాయికుమార్, లక్ష్మణ్, మల్లవరపు రాజు, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్. రాజ్ కుమార్, నాయకులు మలక వెంకటరమణ, టి.రాజా, అనపర్తి ఏడుకొండలు, నాగాబత్తుల సూర్యనారాయణ, పాలిక రాజేంద్ర ప్రసాద్, పి.రామకృష్ణ, ఐలు నాయకురాలు కె.నాగ జ్యోతి, జన విజ్ఞాన వేదిక నాయకులు యు సత్యనారాయణ, ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ నాయకులు అయినాపురపు సూర్యనారాయణ, కొంకి రవి, కెవిపిఎస్ నాయకులు జి.సత్యానందం, అడ్వకేట్ వెంకట్, జన చైతన్య మండలి నాయకులు ఎన్.పెద్దిరాజు, దళిత సంఘాల నాయకులు రిటైర్డ్ ఇంజినీర్ పిల్లి రామారావు, బుద్ధ విహార్ నాయకులు పిఎస్ఆర్ ప్రసాద్, జయదేవ్, నేలపాటి ప్రసాద్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం.జి.సూరిబాబు, బిఎస్పి నాయకులు వెంకట్, సిపిఎం నగర కన్వీనర్ పలివెల వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

---

# వైఎస్ఆర్సీపీ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యులుగా భరత్ భూషణ్



**అమలాపురం, మేజర్ న్యూస్ :** అమరావతిలో వైఎస్ఆర్సీపీ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యులుగా కుడుపూడి భరత్ భూషణ్ నియమితులయ్యారు.

మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి ఆదేశాలు మేరకు నియమించినందుకు రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డిని అమరావతిలో మర్యాద పూర్వకంగా కుడుపూడి భరత్ భూషణ్, మాజీ దృశ్య కళల అకాడమీ చైర్ పర్సన్ కుడుపూడి సత్య శైలజా భరత్ లు కలిసి కృతజ్ఞతలు తెలియజేసారు.

---

# ఎమ్మెల్యే చొరవతో అభివృద్ధి పథంలో వలసపాకల పంచాయతీ

**- స్పెషల్ ఆఫీసర్ పసుపులేటి సతీష్**
**- మా గ్రామానికి పంచాయతీ ఎన్నికలు నిర్వహించండి**
**: జనసేన నేత సలాది**
**- కార్యదర్శి ఆర్ ఎస్ ఎన్ మూర్తి ఆధ్వర్యంలో**
**పారిశుధ్య కార్మికులకు దుప్పట్లు, టవల్స్, పండ్లు పంపిణీ**
**- ప్రతి సంవత్సరం కార్మికులకు అందించడం నాకు ఎంతో ఆనందం**
**: పేపకాయల చంద్రశేఖర్**



**కాకినాడ రూరల్, మేజర్ న్యూస్ :** ఎమ్మెల్యే పంతం నానాజీ చొరవతో అభివృద్ధి పథంలో వలస పాకల గ్రామపంచాయతీ ముందుకు వెళు తుంది అని పంచాయతీ స్పెషల్ ఆఫీసర్ ఎండిఓ పసుపులేటి సతీష్ అన్నారు. స్థానిక వలస పాకల గ్రామపంచాయతీ ఆవరణలో కార్యదర్శి ఆర్ ఎస్ ఎన్ మూర్తి అధ్యక్షతన జరిగిన గ్రామసభ జరిగింది. ఈ సభ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎంపీడీవో స్పెషల్ ఆఫీసర్ పసుపులేటి సతీష్, జనసేన సీనియర్ నాయకులు హైకోర్టు న్యాయవాది సలాది శ్రీనివాస్ బాబు, జనసేన గ్రామ కమిటీ అధ్యక్షులు జీని శ్రీనివాస్, సెక్రెటరీ పండు నాయుడు, టిడిపి నాయకులు తాతపూడి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జనసేన నేత సలాది శ్రీనివాస్ బాబు మాట్లాడుతూ మా వలసపాకల గ్రామపంచాయతీకి పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలని సర్పంచ్ కి చెక్ పవర్ ఇవ్వాలని కోరారు. టిడిపి నాయకులు తాతపూడి రామకృష్ణ మాట్లాడుతూ మా పంచాయతీ పరిధిలో ఉన్న కొన్ని ఫ్యాక్టరీలు మా గ్రామంలో ఉన్న వారికి ఉద్యోగాలు కల్పించడం లేదని దీనిపై వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని ఎంపీడీవోను కోరారు. అనంతరం ఎంపీడీవో సతీష్ మాట్లాడుతూ గ్రామ సభలో పలు ప్రజా సమస్యలు ప్రజాప్రతినిధులు నా దృష్టికి తీసుకురావడం జరిగింది అని తక్షణమే ఎమ్మెల్యే నానాజీ వారి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని అన్నారు. అనంతరం జనసేన నాయకులు పేపకాయల చంద్రశేఖర్ 30 మంది పారిశుధ్య కార్మికులకు దుప్పట్లు, టవల్స్, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పేపకాయల చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రతి ఏటా పారిశు ద్ధ్య కార్మికులకు సహకారం అందించడం నాకు ఎంతో ఆనందంగా ఉందని గ్రామం అభివృద్ధి చెందాలంటే పరిశుభ్రత ఎంతో అవసరమని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కోనేటి రామకృష్ణ, పి.గౌతమ్, చల్మాజీ, కూటమి నాయకులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

---

# ప్రకృతి పరిరక్షణకు విద్యార్థుల చైతన్యం అవసరం

**- జిల్లా అటవీ అధికారి ఎన్.రామచంద్రరావు**



**కాకినాడ, మేజర్ న్యూస్ :** జాతీయ వన్యప్రాణి వారోత్సవం-2025 సందర్భంగా ఆంధ్రప్రదేశ్ అటవీ శాఖ కాకినాడ జిల్లా ఆధ్వర్యంలో వివేకానంద పార్క్‌లో గల శాఖా గ్రంథాలయము నందు ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా అటవీ అధికారి ఎన్.రామచంద్రరావు మాట్లాడుతూ వన్యప్రాణులు ప్రకృతి సమతౌల్యానికి జీవం పోసే భాగాలు అని, వాటిని కాపాడకపోతే మన భవిష్యత్తు సురక్షితం కాదని అన్నారు. పాఠశాల స్థాయిలోనే పర్యావరణం పట్ల చైతన్యం పెంచడం అత్యవసరమని, ప్రతి విద్యార్థి ఒక చెట్టు నాటడం, ఒక ప్రాణిని కాపాడే మనసు కలిగి ఉండడం అవసరమని సూచించారు. విద్యార్థు లలో పర్యావరణ పరిరక్షణపై ఆసక్తి పెరగడం హర్షణీయమని పేర్కొన్నారు. కోరింగా వన్యప్రాణి అభయారణ్య ఫారెస్ట్ రేంజర్ ఎస్.ఎస్.ఆర్. వరప్రసాద్ మాట్లాడుతూ అటవీ సంపద కేవలం ప్రభుత్వ సొత్తు కాదు, ప్రజల ఆస్తి. వన్యప్రాణులను సంరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. ఆంధ్రప్రదేశ్ నేషనల్ గ్రీన్ కోర్ జిల్లా సమన్వయకర్త కేసరి శ్రీనివాసరావు మాట్లాడుతూ పర్యావరణ అవగాహన కార్యక్రమాలు పాఠశాలల్లో నిరంతరం కొనసాగాలని, విద్యార్థుల ప్రతిభ ఎంతో ప్రశంసనీయం అని తెలిపారు. శాఖా గ్రంథాలయ పరిపాలనాధికారి ఎం. శ్రీనివాసరావు మాట్లాడుతూ గ్రంథాలయాలు జ్ఞాన కేంద్రాలే కాకుండా పర్యావరణ చైతన్య వేదికలుగా మారాలని అన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన చిత్రలేఖనం, వ్యాసరచన పోటీలలో జిల్లాలోని 84 పాఠశాలలు, కళాశాలల నుంచి 628 మంది విద్యార్థులు పాల్గొని తమ సృజనాత్మకతను ప్రదర్శించారు. కార్యక్రమంలో అటవీ అధికారులు ఎం.నాగార్జున, వీరభద్రరావు, సిద్దార్ధ, ఉపాధ్యాయులు ఎస్.చలపతి, వి.శ్రీనివాస్, విద్యార్థులు, తల్లితండ్రులు, పర్యావరణ ప్రేమికులు పాల్గొన్నారు.

# మత్స్యకారుల సమస్యలు పరిష్కారానికి కృషి

**- నష్టపరిహారం ఇప్పించేందుకు చర్యలు**
**- మంత్రి సుభాష్ ను కలిసిన మత్స్యకారులు**



**రామచంద్రపురం, మేజర్ న్యూస్ :** ఓఎన్జీసీ చమురు సంస్థ కార్యకలాపాల వల్ల నష్టపోయిన మత్స్యకారులకు నష్టపరిహారం ఇప్పించాలని కోరుతూ కె గంగవరం మండలంలోని పలు గ్రామాలకు చెందిన మత్స్యకారులు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్‌ను కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు తమ సమస్యలను వివరిస్తూ ఓఎన్జిసి అధికారు లు నష్టపరిహారం చెల్లించే విషయంలో వివక్షత చూపిస్తున్నారని, దిగువ ప్రాంతాల్లో ఉన్న మత్స్యకారులకు ఇటీవల సంభవించిన దరియాలతిప్ప బ్లో అవుట్ విషయంలో వర్తించే నష్టపరిహారమును ఎగువ ప్రాంత మత్స్య కారులకు కూడా వర్తింపజేయాలని పైపు లైన్ విషయంలో ఇచ్చిన విధంగా బ్లో అవుట్ విషయంలో కూడా నష్టపరిహారం గతంలో మాదిరిగా వర్తింపచ్చేయాలని మత్స్యకారులకు నష్టపరిహారం పంపిణీలో అసమానతలు పాటిస్తున్నారని అన్నారు. యానం వద్ద పైపులైన్ వేసి డ్రిడ్జింగ్ చేయడం వల్ల తామంతా జీవనోపాధి కోల్పోయామన్నారు. ఓఎన్జిసి చమురు సంస్థ కొత్తగా మరో పైపులైన్ వేయడం కోసం ప్రయత్నాలు చేస్తున్నారని, గతంలో పైపులైను వేసినప్పుడు ఇచ్చిన నష్టపరహారాన్ని అన్ని మత్స్యకార గ్రామాలకు ఇచ్చేలా చూడాలని కోరారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ స్పందిస్తూ మత్స్యకారులు నష్టపోకుండా సంబంధిత అధికారులతో మాట్లాడి న్యాయం జరిగేలా చూస్తానని హామీ ఇచ్చారు. మంత్రిని కలిసిన వారిలో ఏపీ మత్స్యకార సంఘం రాష్ట్ర అధ్యక్షులు కర్రి చిట్టిబాబు, పెమ్మాడి సత్తిబాబు, కోటిపల్లి సర్పంచి ఓలేటి సుబ్రహ్మణ్యం, దోమ ఆదినారాయణ, పెమ్మాడి సాల్మన్ రాజు, పంతాడి రమేష్ వర్మ, కోటిపల్లి, కూళ్ల, దేంగేరు, మసకపల్లి, బ్రహ్మపురి, వాసాల రేవు, కోట తదితర గ్రామాల మత్స్యకారులు పాల్గొన్నారు.

# ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు వికాస సంస్థ అవిరళ కృషి చేస్తోంది





**– కలెక్టర్ మహేష్ కుమార్**

**అమలాపురం, మేజర్ న్యూస్ :** నిరుద్యోగ యువత ప్రగతి కోసం ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు వికాస సంస్థ అవిరళ కృషి చేస్తోందని జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ వెల్లడించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్లో నిర్వహించిన మినీ జాబ్ మేళాలో సుమారు 123 మంది అభ్యర్థులు హాజరు కాగా వీరికి ముఖాముఖి ఇంటర్వ్యూలు, అర్హత ధ్రువ పత్రాల పరిశీలన చేసి 81 మంది అభ్యర్థులను ఉద్యోగాల కల్పనకై ఎంపిక చేసి నియమాకపు ఉత్తర్వులు అందించినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిశ్రమలు సేవా రంగాల సమన్వయంతో వికాస సంస్థ నిరుద్యోగ యువత భవిష్యత్తు కొరకు కృషి చేస్తుందన్నారు.

జాబ్ మేళా అనేది నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించే ఒక అద్భుత కార్యక్రమమని, నిరుద్యోగ యువత ఈ యొక్క అవకాశాన్ని సద్వినియోగ పరుచుకుని మొదటిగా వచ్చిన ఉద్యోగాన్ని బేస్‌గా చేసుకుని తమ కాళ్ళ మీద తాము నిలబడి నైపుణ్యాలను పెంచుకోవడం ద్వారా అంచెలంచెలుగా ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. యువత కెరీర్ అభివృద్ధికి, కుటుంబ సౌభాగ్యానికి, సమాజ ప్రగతికి జాబ్ మేళాలు ఎంతగానో ఉపకరిస్తాయన్నారు. జాబ్ మేళా ద్వారా ఐటీ, ఫార్మా, కెమికల్స్, ఆటోమొబైల్, ఎలక్ట్రానిక్స్, ఫైనా న్స్, ఎనర్జీ మొదలైన రంగాలలో అవకాశాలను చేజిక్కించుకుని జీవన ప్రమాణాలు మెరుగు పచ్చు కోవాలని ఆయన యువతకు ఉద్బోధి ంచారు. జాబ్ మేళా నిర్వహణలో అర్హతా ప్రమాణాలు సాధారణంగా పదవ తరగతి ఉత్తీర్ణత నుండి డిగ్రీలు వరకు మరియు వివిధ రకాల నైపుణ్యాల ఆధారంగా అభ్యర్థులు మంచి అవకా శాలను పొందాలన్నారు.

ఉద్యోగాన్ని వెతుకుతున్నవారిని, ఉద్యోగాలను భర్తీ చేయాలనుకునే కంపెనీలతో కలిపే జాబ్ మేళా వేదికలను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలన్నారు. సమాజంలో నిరుద్యోగాన్ని తగ్గించేందుకు ప్రైవేటు సంస్థలు తమ కంపెనీలలో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నాయని, ఈ అవకాశాన్ని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎంపికైన ఉద్యోగార్థులు కంపెనీలకు వెళ్లిన తరువాత వారి యొక్క యోగ క్షేమాలను ఆయా కంపెనీల సహకారంతో పర్యవేక్షించాలని, ఎవరికీ ఏ అసౌకర్యం కలుగకుండా మానిటరింగ్ వ్యవస్థ ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ వికాస సంస్థ ప్రతినిధులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వికాస పథక సంచాలకులు కె.లచ్చారావు, మేనేజరు గోళ్ళ రమేష్, హెచ్ఆర్ పవన్ కుమార్, ఎం.రవితేజ తదితరులు పాల్గొన్నారు.

# భారత న్యాయవ్యవస్థపై దాడిగానే భావిస్తున్నాం

**– ఇండియన్ లాయర్స్ అసోసియేషన్ (ఐఎల్ఏ)**





**కాకినాడ, మేజర్ న్యూస్ :** భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్. గవాయ్‌పై జరిగిన దాడిని నిరసిస్తూ ఇండియన్ లాయర్స్ అసోసియేషన్ (ఐఎల్ఏ) ఆధ్వర్యంలో మంగళవారం కాకినాడ బార్ అసోసియేషన్ నుంచి ఇంద్ర పాలెం అంబేద్కర్ స్టాచ్యు వరకు నిరసన ప్రదర్శన చేపట్టారు. అనంతరం కాకినాడ జిల్లా కలెక్టర్‌కి ఐఎల్ఏ నాయకులు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఇండియన్ లాయర్స్ అసోసియేషన్ (ఐఎల్ఏ) ఉమ్మడి జిల్లా అధ్యక్షులు టి.పృథ్వీరాజ్ మాట్లాడుతూ ప్రధాన న్యాయమూర్తిపై జరిగిన దాడి భారత న్యాయ వ్యవస్థపై జరిగిన దాడిగా భావిస్తామ న్నారు. ఈ ఘటనపై రాష్ట్రపతి, ప్రధానమంత్రి దేశ ప్రజలకు వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఐఎల్ఏ జిల్లా ఉపాధ్యక్షులు కోలా శ్రీహరిరావు మాట్లాడుతూ న్యాయమూర్తిపై దాడి చేయడం సిగ్గుచేటు అన్నారు. నిందితున్ని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఐఎల్ఏ రాష్ట్ర నాయకులు పిల్లి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ఈ ఘటన భారత రాజ్యాంగంపై దాడిగా అభివర్ణించారు. ఐఎల్ఏ మహిళా కన్వీనర్ డాక్టర్ వసంతకుమారి మాట్లాడుతూ ప్రధాన న్యాయమూర్తికే భద్రత లేనపుడు సామాన్యుల పరిస్థితి ఏమిటని నిలదీశారు. ఈ నిరసన కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు జేవి రమణ, సరోజ, దివ్యశ్రీ, మంగ శివ రామకృష్ణ, కుంచే శ్రీహరి, వార రాజబాబు, ఎస్.సంజీవ్ కుమార్, స్వామి ముఖేష్ కుటు ంబరావు తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ స్ఫూర్తి... పురస్కార దీప్తి

- స్వచ్ఛ అవార్డులు అందుకున్న సర్పంచ్, పంచాయతీ సెక్రటరీ
- పిహెచ్‌సి వైద్యులు





**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** స్వచ్ఛ ఆంధ్ర అవార్డులు 2025లో భాగంగా పెద్దాపురం మండలం, జి.రాగంపేట పంచాయతీకి స్వచ్ఛ గ్రీన్ అంబాసిడర్ మరియు స్వచ్ఛ గ్రామ పంచాయతీ కేటగిరిలో అవార్డులు దక్కినట్లు ఎంపిడిఓ కె.వి.సూర్యనారాయణ పేర్కొన్నారు. దీనిలో భాగంగా కాకినాడ జిల్లా కలెక్టర్ సగిలి షాన్మోహన్ చేతుల మీదుగా గ్రామ సర్పంచ్ బుంగా శేఖర్‌బాబుకు, పంచాయతీ సెక్రటరీ డి.సూర్యనారాయణ రెడ్డి, గ్రీన్ అంబాసిడర్ కొండ్రు ధనదుర్గలు ఈ అవార్డులు అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపిడిఓ సూర్యనారాయణ, మరియు డిప్యూటీ ఎంపిడిఓ శేఖర్‌రెడ్డి, మండల పరిషత్ కార్యాలయ ఏఓ సత్యనారాయణమూర్తిలు వారిని అభినందించినవారిలో ఉన్నారు. దీనిలో భాగంగా పెద్దాపురం మండల పరిధిలో పులిమేరు పిహెచ్‌సికి స్వచ్ఛ ఆంధ్ర, స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రకటించిన స్వచ్ఛ ఆసుపత్రి అవార్డులో పులిమేరు పిహెచ్‌సి ఎంపిక కాబడింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా డా.యు.ఎస్.ఎన్.శ్రావణి, డా.డి.వై.ఎస్.మణిదీపికలు ఈ అవార్డును అందుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి, డివిజనల్ సూపర్‌వైజింగ్ అధికారి డా.ఎన్.ప్రశాంతి పాల్గొని, వైద్యులను, సిబ్బందిని ప్రశంసించిన వారిలో ఉన్నారు. ఆసుపత్రికి పరిశుభ్రత మరియు రోగులకు ఆరోగ్యవంతమైన పరిసరాలు కల్పించి, ఉత్తమమైన వైద్య సేవలు అందించినందుకు గాను ఈ అవార్డు రావడం అభినందనీయమని డివిజనల్ సూపర్‌వైజింగ్ అధికారిణి డా.ఎన్.ప్రశాంతి తెలిపారు.

# ఆంజనేయస్వామికి అభిషేకములు, పూజలు



**రంపచోదవరం,మేజర్‌న్యూస్:** అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచో దవరం ఆర్టీసీ కాంప్లెక్స్ రోడ్‌లో కొలువైనటువంటి శ్రీ విరాట్ విజయ ఆంజనేయస్వామి సహిత శ్రీ కోదండరామాలయం ఆవరణలో ఆశ్వ యుజ మాస పౌర్ణమి సందర్భంగా శ్రీ ఆంజనేయస్వామి మూలవిరాట్ మూర్తికి ఆలయ అర్చకులు శ్రీ యజ్ఞ సూర్య సాయికిరణ్ ఆధ్వర్యంలో మంగళవారం అభిషేకములు, ప్రత్యేక పూజలు నిర్వహించారు.

స్థానిక సంత మార్కెట్‌లో కొలువైనటువంటి శ్రీ వరసిద్ధి విఘ్నేశ్వరస్వామి ఆలయంలో మహిళా భక్తులు సామూహిక పౌర్ణమి హారతి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భక్తులు ఆలయ కమిటీ కార్యవర్గ సభ్యులు, మాజీ శాసన సభ్యులు సీతంశెట్టి వేంకటేశ్వరరావు, ఎస్.ఎస్.యఫ్ డివిజన్ కన్వీనర్ గుడ్ల అంకశ్రీనివాసరెడ్డి, విశ్వహిందూ పరిషత్ రంపచోడవరం జిల్లా సత్సంగ ప్రముఖ్ నల్లమిల్లి వేంకటరామారెడ్డి, విశ్వ హిందూ పరిషత్ కార్యవర్గ సభ్యులు శ్రీగుప్తా దంపతులు పాల్గొన్నారు.

## భారత సరుకులపై అమెరికా ట్రంప్ సుంకాల పెంపు వల్ల తీవ్రమవుతున్న నిరుద్యోగ సమస్యను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పరిష్కరించాలి-కర్నాకుల

**జగ్గంపేట, మేజర్‌న్యూస్ :** భారత సరుకులపై అమెరికా ట్రంప్ భారీగా విధిస్తున్న సుంకాలకు వ్యతిరేకంగా ఏపీ ఆర్ సి ఎస్, ఏఐఎఫ్ టు యు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జగ్గంపేట శివారు, రామవరం గ్రామ పరిధి రంగవల్లి నగర్‌లో ధర్నా నిర్వహించారు.




ఈ సందర్భంగా ఏపీ ఆర్‌సిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు మాట్లాడుతూ అమెరికా లో ట్రంప్ అధికారం చేపట్టిన తర్వాత అమెరికన్ కార్పొరేట్ల ప్రయోజనాలు కొరకు భారత్ వంటి వర్ధమాన దేశాలపై ఆర్థిక దాడి చేస్తున్నారని విమర్శించారు. అమెరికాలో చదువుతున్న భారత విద్యార్థుల పట్ల విసా పేరులోఅవమానకరంగా వ్యవహరించారని దుయ్యబట్టారు. తాజాగా వివిధ రకాల భారత సరుకులు దిగుమతులపై భారీగా సుంకాలు పెంచడం వల్ల మన దేశంలో నిరుద్యోగ సమస్య తీవ్రతరం అవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుత పరిస్థితుల్లో మన జిల్లాలో ఆక్వా రంగం దెబ్బతిని వేలాదిమంది ఉపాధి కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మన రాష్ట్రంలో వస్త్ర పరిశ్రమ కూడా దెబ్బతినే ప్రమాదం ఉందన్నారు. ఈ నేపథ్యంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మన దేశ ప్రయోజనాల కోసం, సార్వభౌమత్వ పరిరక్షణ కొరకు నిలబడాలన్నారు. కేంద్ర పాలకులు చైనాను బూచిగా చూపించడం మానుకుని మన దేశ ప్రయోజనాల కోసం సరిహద్దు దేశాలతో సానుకూల సంబంధాలు కొనసాగించాలని డిమాండ్ చేశారు. ప్రజలంతా అమెరికన్ సామ్రాజ్యవాదాన్ని వ్యతిరేకించాలని ప్రజా సంఘాల తరపున విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో ఏపీ ఆర్ సి ఎస్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వల్లూరి రాజబాబు, ఏఐఎఫ్ టు యు ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి కుంచే అంజిబాబు, సూరిబాబు, గంగమ్మ, భారతి, రాంబాబు , వీరబాబు, రవణ, తాతబాబు తదితరుల పాల్గొన్నారు.

# హెూటల్స్ ఆహార తయారీలో నాణ్యత ప్రమాణాలు పాటించాలి

– పౌరసరఫరాల అధికారి అడపా ఉదయభాస్కర్




అమలాపురం, మేజర్ న్యూస్ : హెూటల్స్ ఆహార కల్తీ, ఆహా ర తయారీలో నాణ్యత ప్రమాణాలు పాటించక పోవడం వంటి సమస్యలు ప్రజారోగ్యం మీద తీవ్ర ప్రభా వాలు చూపుతాయని జిల్లా పౌరసరఫరాల అధికారి అడపా ఉదయభాస్కర్ అన్నారు. జిల్లా వ్యాప్తంగా వివిధ హెూటల్స్ మరియు ఆహార తయారీ వ్యాపా రాలలో విపరీతమైన కల్తీ నాణ్యత లోపం నిల్వ సరుకుల సరఫరా జరుగు తుందని వెలువెత్తుతున్న ఫిర్యాదులపై జిల్లా యంత్రాంగం తీవ్రంగా స్పందించి జిల్లా జాయింట్ కలెక్టర్ జిల్లాలోని ఆహార తయారీ కేంద్రాల తనిఖీకి ఆదేశించారన్నారు. మంగళవారం జిల్లా వ్యాప్తంగా జిల్లా పౌరసరఫరాల అధికారి అడపా ఉదయభాస్కర్ ఆధ్వర్యంలో జిల్లాలోని ఏదు ముఖ్యమైన పట్ట ణాల్లో పౌరసరఫరాల శాఖ ఆహార భద్రత శాఖ తూనికల కొలతల శాఖల ఆధ్వర్యంలో సంయుక్త తనిఖీలు జరిగాయన్నారు. దాదాపు 200 ప్రదేశాల్లో ఏకకాలంలో జరిగిన తనిఖీల్లో గుర్తించిన అనేక లోపాలపై తక్షణమే చర్య తీసుకోవడం జరిగిందన్నారు. ఈ విషయంలో జాయింట్ కలెక్టర్ స్పందిస్తూ ఎక్కడా కూడా ఆహార కల్తీలు గాని నాణ్యతలేని ఆహారాన్ని అనారోగ్యాన్ని కలిగించే ఆహారాన్ని సరఫరా చేయడాన్ని సహించబోమని ఇది కేవలం ప్రారంభం మాత్రమేనని ఈ విధమైన తనిఖీలు విస్తృ తంగా చేపట్టనున్నట్లు తెలిపారు అన్ని హెూటల్స్ రెస్టారెంట్లు, ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా సూచించిన నియమాలను తప్పక పాటించాలన్నారు.

కానీ కొన్నిచోట్ల ఈ నిబంధనలు పాటించకపోవడం వల్ల ఆహారం కల్తీ అవ్వడం లేదా నాణ్యత తగ్గడం జరుగుతుందని ఇటువంటి చర్యలు పునరావృతం కాకుండా ఆయా యజమాన్యాలు వ్యవహరించాలని ఆదేశించారు. నిల్వ మరియు కాలం చెల్లిన పదార్థాలు హానికర పదా ర్థాలు ఆహార తయారీలో వినియోగించరాదన్నారు. నాణ్యత నియంత్రణ కోసం ప్రభుత్వం తీసుకునే చర్యలకు ఆయా యాజమాన్యాలు బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘిస్తే ఆహార కల్తీలో ఫుడ్ సేఫ్టీ, తూనికలు కొలతలు విషయంలో తూనికలు కొలతల శాఖ జరిమానాలు విధించడంతోపాటుగా లైసెన్స్ రద్దు వంటి చర్యలు గైకొనడం జరుగుతుందన్నారు. భద్రతతో కూడిన ఆహారం అందించకపోతే వ్యాపారాలను పూర్తిగా రద్దు చేయాలన్నారు. ఈ తనిఖీలలో జిల్లా తూనికల కొలతల అధికారి విశ్వేశ్వరరావు, జిల్లా ఆహార భద్రత అధికారి రామయ్య, పౌరసరఫరాల శాఖ ఉప తాసిల్దార్లు పాల్గొన్నారు.

# సుప్రీంకోర్టులో జరిగిన దాడిని ఖండిస్తున్నాం...

– న్యాయవ్యవస్థపై దాడిగా భావిస్తున్నాం...
– పిఠాపురంలో ప్రజాసంఘాలతో కలిసి న్యాయవాదుల నిరసన



పిఠాపురం, మేజర్ న్యూస్ : సుప్రీంకోర్టులో భారత ప్రధాన న్యాయమూర్తి పై చెప్పు విసిరిన సంఘటనకు నిరసనగా పిఠాపురంలో న్యాయవాదులు మంగళవారం కోర్టు విధులు బహిష్కరించి నిరసన కార్యక్రమం చేపట్టారు. స్థానిక రథాల పేట వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి న్యాయవాదులు, ఏవైఎం సభ్యులు ప్రజా సంఘాల నాయకులు పూల పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ... సోమవారం సుప్రీంకోర్టు లో వాదనలు ప్రారంభం కాగానే వృద్ధుడైన ఓ న్యాయవాది భారతదేశం నూతన ధర్మంపై అవమానాన్ని సహించదని సహించదని" అంటూ చెప్పు విసిరాడని, కానీ భద్రతా సిబ్బంది అప్రమత్తం అవడంతో ఆ చెప్పు ధర్మాసనంపై పడకుండా అడ్డుకోవడం జరిగిందన్నారు. పోలీసులు వృద్ధ లాయర్ ను బయటకు తీసుకువెళ్లారని తెలిపారు. ఈ ఘటన సుప్రీంకోర్టు పైనే కాకుండా న్యాయ వ్యవస్థ మీద జరిగిన దాడిగా న్యాయవాదులు భావిస్తున్నారని తెలిపారు. ఇది ఓ వ్యక్తి చేసిన చర్యగా భావించకూడదని, న్యాయ వ్యవస్థ పైన, దాని స్వయం ప్రతిపత్తి పైన, న్యాయ పరిశీలన అధికారం పైన జరిగిన దాడిగా భావిస్తున్నట్లు తెలిపారు. బయట సమాజంలో ఉన్న పరిస్థితి సోమవారం కోర్టులో జరిగిన సంఘటన అద్దం పడుతుందన్నారు. ఈ సంఘటనపై దర్యాప్తు చేసి నిందితుడిని, అతని వెనకున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్( ఐలు) జిల్లా ప్రధాన కార్యదర్శి గుదిమెళ్ళ శ్రీ భాస్కరాచార్యులు, ఐల పిఠాపురం అధ్యక్షులు కొంగు నూకరాజు, న్యాయవాదులు వేలంగి వెంకటేష్, దల్లి శ్రీనివాస్, కాలివిజయ్ కుమార్, పెదపాటి రాజేష్, పిల్లి రవికుమార్, గుబ్బల సత్యనారాయణ, పింజరపు లక్ష్మి, ప్రజా సంఘాల నాయకులు శాఖ నాగేశ్వరరావు, బాబూరావు, గుల్ల సత్యనారాయణ, మాత నాగేశ్వరరావు, యాల సత్తిరాజు, సాకా రామకృష్ణ, ఏవైఎం అసోసియేషన్ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# జిల్లా వ్యాప్తంగా ఆరోగ్య కేంద్రాలు, ఆసుపత్రులు, ఇన్సూరెన్స్ సంస్థల్లో అక్టోబర్ 9న SGSS అవగాహన కార్యక్రమాలు

– జాయింట్ కలెక్టర్ వై.మేఘ స్వరూప్



రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ : తూర్పుగోదావరి జిల్లాలో అక్టోబర్ 9, 2025 న సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్‌పై అవగాహన కార్యక్రమాలు ప్రతి గ్రామ/వార్డు ఆరోగ్య కేంద్రాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ప్రభుత్వ మరియు ప్రైవేటు ఆసుపత్రులు, అలాగే ఇన్సూరెన్స్ కంపెనీలు, ఏజెంట్లు స్థాయిలో నిర్వహించనున్నట్లు జాయింట్ కలెక్టర్ వై. మేఘ స్వరూప్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో ఈ కార్యక్రమాల అమలు, పర్యవేక్షణ కోసం వైద్య మరియు ఆరోగ్య శాఖలో జిల్లా స్థాయి నోడల్ అధికారులను నియమించినట్లు తెలిపారు. విభిన్న కేంద్రాలను +హెూ కోడ్ ఆధారంగా మ్యాపింగ్ చేసి, ఆ వివరాలను సంబంధిత శాఖలకు పంపిణీ చేయనున్నట్లు పేర్కొన్నారు. జిల్లాలో ఆయా ప్రభుత్వ శాఖలతో సమన్వయం చేసుకునే దిశగా సిపిఓ ఎల్ అప్పల కొండ వ్యవహరించడం జరుగుతుందని తెలియ చేశారు. అక్టోబర్ 18 వరకు నిర్వహిస్తున్న షెడ్యూల్ క్యాంపెయినింగ్ వివరాలు ఆయా శాఖలకు ఇప్పటికే తెలియ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమాలలో మెడిసిన్లపై జీఎస్టీ తగ్గింపు ప్రయోజనాలు, ఇన్సూరెన్స్ రంగ సంస్కరణల లాభాలు, +ూ 2.0 ఆరోగ్య రంగానికి అందించే ఉపశమనం వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. ఇన్సూరెన్స్ కంపెనీలు, ఏజెంట్లతో కూడిన ర్యాలీలు, ప్రదర్శనలు నిర్వహించి జీఎస్టీ సవరణల ప్రయోజనాలు వివరించాలని ఆదేశించారు.జిల్లా, నియోజకవర్గ, మండల, గ్రామ స్థాయిలలో +ూ ఛాంపియన్లు ఈ కార్యక్రమాల షెడ్యూలింగ్, డాక్యుమెంటేషన్, వీడియోలు, ఫోటోలు అప్లోడ్ చేయడం వంటి పనులను ా+ూా మొబైల్ యాప్ ద్వారా పూర్తిచేయాలని సూచించారు. ప్రతి కార్యక్రమం అనంతరం వీఱఅబ్వం శీట వీవవ్ఱఅన్త, వీడియో బైట్స్ లేదా ప్రత్యక్ష సాక్ష్యాలు యాప్‌లో అప్‌లోడ్ చేయాలని ఆయన తెలిపారు.జాయింట్ కలెక్టర్ తెలిపారు: "అన్ని ౹ాంజం, ఆసుపత్రులు, ఇన్సూరెన్స్ సంస్థలు తమ వద్ద కార్యక్రమాలను సక్రమంగా నిర్వహించి, ప్రజలకు జీఎస్టీ 2.0 సంస్కరణల గురించి అవగాహన కల్పించాలి. అధికారులు, +ూ ఛాంపియన్లు సమన్వయంతో ఈ కార్యక్రమాలను విజయవంతం చేయాలన్నారు.

## ఆటో యూనియన్ ఆధ్వర్యంలో సంబరాలు

– ఎన్డీఏ కూటమి నాయకుల చిత్రపటాలకు పాలాభిషేకం..




ఏలేశ్వరం, మేజర్ న్యూస్ : ఆటో డ్రయివర్లకు సేవలో కార్యక్రమంలో భాగంగా ఏలేశ్వరం మండలం యర్రవరం గ్రామంలో ఆటో యూనియన్ సభ్యులు కూటమి నేతల సమక్షంలో మంగళవారం మిఠాయిలు పంచుకొని సంబరాలు జరుపుకున్నారు. ప్రధాని నరేంద్ర మోదీ ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు, నాయకులు బస్వా ప్రసాద్ మైరాల కనకరావు చేతులు మీదుగా అటో యూనియన్ సభ్యులు పాలాభిషేకం చేపట్టారు. ఆటో కార్మికులు కష్టాలను గుర్తించి ప్రతి ఆటో కార్మికుడికి 15000 రూపాయలు ఆర్థిక సాయం అందించడం పై స్థానిక ఎమ్మెల్యే సత్య ప్రభ కు కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గంగిరెడ్ల మణికంఠ, తోట వెంకటేశ్వరరావు, ఆకుల నాని, బందారు సూరిబాబు, వాయుపుత్ర ఆటో యూని యన్ సభ్యులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్పార్క్ ఫౌండేషన్‌కు జాతీయ గౌరవం..

– భారత ప్రభుత్వ మంత్రి భూపేంద్ర యాదవ్ చేతుల మీదుగా సన్మానం..




ఏలేశ్వరం, మేజర్ న్యూస్ : ఎర్రవరం గ్రామానికి చెందిన స్పార్క్ చైర్మన్ సాయి సందీప్ సోదరుడు స్పార్క్ సీఈఓ సాయి ప్రదీప్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పేరును భారతదేశం వ్యాప్తంగా తెలిసేలా చేశాడు. ఈ కార్యక్రమంలో స్పార్క్ ఫౌండేషన్ సీఈఓ ఎస్.సాయి ప్రదీప్ ప్రాజెక్ట్ డైరెక్టర్ సూర్య రమ్యశ్రీ ముఖ్య అతిథి చేతుల మీదుగా సర్టిఫికేట్ స్వీకరించారు. ఈ కార్యక్రమం ఇండియన్ ఫారెస్ట్ అకాడమీ, దెహారాదూన్‌లో జరిగింది. తెలుగు విద్యార్థుల ప్రతిభకు జాతీయ గుర్తింపు ఈ హ్యాకథాన్ హ్యూమన్–వైల్డ్‌లైఫ్ కోఎక్సిస్టెన్స్ అంశంపై దేశవ్యాప్తంగా నిర్వహించబడగా మొత్తం భారతదేశం నుంచి టాప్ 7 ఫైనలిస్ట్ జట్లలో స్పార్క్ ఫౌండేషన్ ఒకటిగా ఎంపికైంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి ఎంపికైన ఏకైక జట్టు ఇదే కావడం గర్వకారణం. దెహారాదూన్ వైల్డ్‌లైఫ్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో భారత ప్రభుత్వం పర్యావరణ,అరణ్య మరియు వాతావరణ మార్పుల శాఖ కేంద్ర మంత్రి భూపేంద్ర యాదవ్ సమక్షంలో నిర్వహించిన జాతీయ స్థాయి హ్యాకథాన్‌లో స్పార్క్ ఫౌండేషన్ గౌరవార్హం ప్రశంసా పత్రాన్ని అందుకుంది.ఈ సందర్భంగా స్పార్క్ ఫౌండేషన్ చైర్మన్ సాయి సందీప్ మాట్లాడుతూ ఇది కేవలం మన ఫౌండేషన్‌కే కాదు మొత్తం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి గర్వకారణమైన గౌరవం అన్నారు. అరుదైన గౌరవం పొందిన స్పార్క్ సంస్థ సభ్యులను పలువురు అభినందించారు.

## గ్రంథాలయ అభివృద్ధి కమిటీ ఎన్నిక



పెరవలి, మేజర్ న్యూస్ : ముక్కామల శ్రీ ఇనప కోళ్ల రాఘవరావు మెమోరియల్ శాఖా గ్రంథాలయంలో గ్రంథాలయ అభివృద్ధి కమిటీ ఏర్పాటు నిమిత్తం అక్టోబర్ 7వ తేదీ మంగళవారం సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో గ్రంథాలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షులుగా కడియాల సాయిరామారావు, ఉపాధ్యక్షులుగా మోటిపల్లి శ్రీరామమూర్తి, సెక్రటరీగా రిటైర్డ్ లైబ్రేరియన్ సలాది వీర వెంకట సూర్యనారాయణ, జాయింట్ సెక్రటరీగా కరటూరి విశ్వనాథం, ట్రెజరర్ మరియు కన్వీనర్‌గా ఎం వెంకటేశ్వర్లు, హై స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు మరియు పదిమంది సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# జాతీయ వన్యప్రాణి వారోత్సవ వేడుకలలో ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినులు








**కాకినాడ, మేజర్ న్యూస్ :** స్థానిక సాంబమూర్తినగర్‌లో గల ఆదిత్య మహిళ డిగ్రీ కళాశాల విద్యార్థినులు జాతీయ వన్యప్రాణి వారోత్సవ సందర్భంగా వివేకానంద పార్క్ గ్రంథాలయంలో జరిగిన వ్యాసరచన, డ్రాయింగ్ మరియు పెయింటింగ్ పోటీలలో పాల్గొన్నారు అని కళాశాల ప్రిన్సిపాల్ కె. కరుణ తెలిపారు.

ఈ సందర్భంగా ఆదిత్య డిగ్రీ మరియు పి.జి. కళాశాల అకడమిక్ డైరెక్టర్ డా॥ బి.యి.వి.యల్ నాయుడు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం అక్టోబర్ 2 నుండి 8 వరకు జాతీయ వన్యప్రాణి వారోత్సవాన్ని దేశవ్యాప్తంగా జరుపుకుంటారని, ఆ వారోత్సవం ఉద్దేశ్యం వన్యప్రాణుల పరిరక్షణకు ప్రజల్లో అవగాహన పెంపొందించడం అని ఆయన తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ కె.కరుణ మాట్లాడుతూ వన్యప్రాణులను మరియు వాటి నివాసాలను రక్షించడం మన బాధ్యత. మనకు లభించే వాయువు, నీరు, ఆహారం వంటి సహజ వనరులను వన్యప్రాణులు మరియు అడవులు సమతుల్యం చేయటంలో ప్రధాన పాత్ర పోషిస్తూన్నాయని తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన, డ్రాయింగ్ మరియు పెయింటింగ్ పోటీలలో పాల్గొన్నవారికి ఎన్.రామచంద్రరావు డి.వై.సి.ఎఫ్, డిస్ట్రిక్ట్ ఫారెస్ట్ ఆఫీసర్ బహుమతులు మరియు సర్టిఫికెట్స్ అందజేశారు.

ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ జి.నాగ శ్రీకాంత్, ఎస్.ఎస్.ఆర్. వరప్రసాద్, ఫారెస్ట్ రేంజర్, కేసరి శ్రీనివాస్, ఎ.పి. గ్రీన్ కార్ప్స్ కో-ఆర్డినేటర్, ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ పి. సురేఖదేవి మరియు అసిస్టెంట్ ప్రోగ్రాం ఆఫీసర్ కె.నవ్య, విద్యార్థినులు మరియు అధిక సంఖ్యలో ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లు పాల్గొన్నారు.

# తమ సమస్యలు పరిష్కరించాలని ఆశా వర్కర్ల నిరసన



**పిఠాపురం, మేజర్ న్యూస్ :** తమ సమస్యలు పరిష్కరించాలని పిఠాపురం స్థానిక మంగయ్యమ్మ రావు పేట యుపిహెచ్సి వద్ద ఆశా వర్కర్ల ధర్నా నిర్వహించి అనంతరం యూపీహెచ్సిసి వైద్యులు వినయ్ కుమార్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆశా యూనియన్ నాయకులు మాట్లాడుతూ... గర్భిణీ నమోదులు టార్గెట్ గా పెట్టి ఒకో నెలలో గర్భిణీ నమోదు లేకపోతే శాలరీ వెయ్యమని అధికారులు వేధింపులు చేస్తున్నారన్నారని, సర్వేలన్నీ ఆన్లైన్‌లో చేయాలని ప్రభుత్వం నాసిరకమైన ఫోన్లు ఇవ్వడం ద్వారా ఆన్లైన్ పని జరగడం లేదన్నారు. సాంకేతిక లోపం కారణంగా నిలిచిపోయిన వలన జీతాలు వెంటనే చెల్లించాలన్నారు. రివ్యూల పేరుతో పీహెచ్సీలకు, జిల్లాకు వచ్చిన ప్రతిసారి టిఏ, డిఏ లను ఇవ్వాలని డిమాండ్ చేశారు. కనీస వేతనాలు ఇవ్వాలని, కమ్యూనిటీ హెల్త్ వర్కర్స్ ను ఆశా వర్కర్లుగా మార్పు చేసి ఆశాలతో సమానంగా అన్ని రకాల సౌకర్యాలు, వేతనం చెల్లించాలని, అన్ని రకాల సెలవులు ఇవ్వాన్నారు. దహన సంస్కారాల ఖర్చు రూ. 20,000 చెల్లించాలని, 5జి మొబైల్స్, సిమ్ కార్డ్స్ ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో... ఆశా వర్కర్స్ పద్మావతి, వరలక్ష్మి, కృష్ణవేణి, వరలక్ష్మి, భువనేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి శ్రీ వైయస్ జగనన్న పశ్చిమగోదావరి జిల్లా భీమవరం పర్యటన



**జగ్గంపేట, మేజర్ న్యూస్ :** మధ్యాహ్నం 2.40 గంటలకు తాడేపల్లి నివాసం నుంచి బయలుదేరి భీమవరం చేరుకుంటారు. అక్కడినుంచి పెదఅమిరం చేరుకుని వైఎస్సార్‌సీపీ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే ముదునూరి ప్రసాద రాజు కుమారుడి వివాహ వేడుకకు హాజరుకానున్నారు. అనంతరం సాయంత్రం తాడేపల్లి చేరుకుంటారు.

# విద్యార్థుల ప్రతిభ గుర్తింపు క్విజ్‌లు



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్, కె.జి.డి-6 కాకినాడ వారు తమ సామాజిక కార్యక్రమాల భాగంగా గత 13 సంవత్సరాలుగా "రిలయన్స్ ధీరూభాయ్ అంబానీ క్విజ్ పోటీలు" నిర్వహిస్తూ వస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ మరియు ప్రైవేట్ పాఠశాలల్లో 8వ, 9వ మరియు 10వ తరగతుల విద్యార్థి-విద్యార్థినుల కోసం ఈ పోటీలు జరుగుతాయి.ఈ సంవత్సరం 14వ రిలయన్స్ ధీరూభాయ్ అంబానీ క్విజ్ పోటీలు డిసెంబర్ 2వ తేదీ, మంగళవారం, మధ్యాహ్నం 2 గంటల నుండి రాజమహేంద్రవరం ఆనం కళాకేంద్రంలో ప్రారంభమవుతాయన్నారు. ప్రతి పాఠశాల నుండి రెండు జట్లు (ప్రతి జట్టులో ఇద్దరు విద్యార్థులు) పాల్గొనవచ్చుననీ తెలిపారు. నమోదు కోసం 30.11.2025 వరకు దరఖాస్తులు స్వీకరించబడతాయి.

రిజిస్ట్రేషన్ కోసం సంప్రదించండి: 0884%-%3577222, 63022 23156 (సోమవారం నుండి శుక్రవారం వరకు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు). మరిన్ని వివరాలకు: పి. సుబ్రహ్మణ్యం - 99599 88835ను సంప్రదించాలని కోరారు. ఈ సందర్భంగా తూర్పు గోదావరి జిల్లా విద్యాశాఖాధికారి కె. వాసుదేవరావు మంగళవారం జిల్లా పాఠశాల విద్యాశాఖ కార్యాలయంలో క్విజ్ పోటీల గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రిలయన్స్ ఇండస్ట్రీస్ ప్రతినిధి పి. సుబ్రహ్మణ్యం మరియు ఇతరులు పాల్గొన్నారు. విద్యార్థుల సృజనాత్మకత, ప్రతిభను వెలికితీసేందుకు మరియు ప్రోత్సహించేందుకు ప్రతి సంవత్సరం ఈ పోటీలు రిలయన్స్ ప్రతినిధులు నిర్వహిస్తున్నట్లు జిల్లా పాఠశాల విద్యాశాఖాధికారి కె వాసు దేవరావు తెలిపారు.

క్విజ్ షెడ్యూల్: తేదీ, కేంద్రంవేదిక, సమయం 02.12.2025 (మంగళవారం)రాజమహేంద్రవరంఆనం కళాకేంద్రం మధ్యాహ్నం 2:00 గం. 03.12.2025 (బుధవారం)అమలాపురంఅంబేద్కర్ భవన్మధ్యా హ్నం 12:00 గం.04.12.2025 (గురువారం) కాకినాడ అంబేద్కర్ భవన్మధ్యాహ్నం 12:00 గం.ప్రభుత్వ మరియు ప్రైవేట్ పాఠశాలలకు వేర్వేరుగా క్విజ్‌లు నిర్వహిస్తామని రిలయన్స్ ప్రతినిధి సుబ్రహ్మణ్యం తెలిపారు.ప్రభుత్వ పాఠశాల బృందాలకు ప్రయాణ ఖర్చులు తిరిగి చెల్లించడం జరుగుతుందని తెలియ చేశారు.

## మద్యం తాగి వాహనాలు నడిపితే చర్యలు తప్పవు

– సీఐ విద్యాసాగర్



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** ఎవరైనా సరే మద్యం తాగి వాహనాలు నడిపిన హెల్మెట్ లేకుండా వెళ్లిన చర్యలు తప్పవని రావులపాలెం రూరల్ సీఐ విద్యాసాగర్ అన్నారు. మంగళవారం జిల్లా ఎస్పీ రాహుల్ మీనా ఆదేశాలు మేరకు కోత్తపేట డి.ఎస్.పి సుంకర మురళీమోహన్ ఉత్తర్వుల ప్రకారం ఈ నెల అంత స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా ఎవరైతే రాంగ్ రూట్‌లో వెహికల్ డ్రైవ్ చేస్తున్నరో, ఎవరైతే హెల్మెట్లు లేకుండా వెహికల్ డ్రైవ్ చేస్తున్నరో, ఎవరైతే త్రాగి వెహికల్ డ్రైవ్ చేస్తున్నరో వారందరికి ఆక్సిడెంట్ తగించాలనే ఉద్దేశంతో సిఐ, వారి సిబ్బంది మండలంలోని ఆత్రేయపురం లాకుల వద్ద వాహనలకు చెకింగ్ చేయగా అక్కడ హెల్మెట్లు లేని మరియు వాహనాలకు సంబంధించిన రికార్డులు లేని వాటికి 48 చలానాగా సుమారుగా 20 వేల రూపాయలను విధించారు మరియు అక్కడ వాహనదారులకు హెల్మెట్ యొక్క ఉపయోగం గురించి అవగాహన సదస్సు ఏర్పాటు చేసి మరియు సదరు వెహికల్ చెకింగ్ ఒక్క ఆసామి మద్యం తాగి వాహనం నడిపినట్లు ఒకరిపై కేసు నమోదు చేసినట్టు తెలిపారు.

## ఆదిత్య యూనివర్సిటీలో ఆండ్రాయిడ్ అప్లికేషన్ డెవలప్మెంట్‌పై వర్క్ షాప్




**గండేపల్లి, మేజర్ న్యూస్ :** ఆదిత్య విశ్వవిద్యాలయం కంప్యూటర్ అప్లికేషన్ విభాగం ఆధ్వర్యంలో ఆండ్రాయిడ్ అప్లికేషన్ డెవలప్‌మెంట్ పై ఐదు రోజుల కార్యశాల ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించినట్లు డిప్యూటీ ప్రో.ఛాన్సలర్ డా. ఎం. శ్రీనివాస రెడ్డి తెలిపారు. "ఆండ్రాయిడ్ అప్లికేషన్ డెవలప్మెంట్" అనే అంశంపై నిర్వహించిన ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ వర్క్ షాప్ సంస్థ టెక్నికల్ ట్రైనర్ ఎస్.వరప్రసాదరావు నేతృత్వం వహిస్తున్నారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ విద్యార్థులకు పలు విలువైన సూచనలు, ప్రేరణాత్మక సందేశాలు అందజేశారు. ఈ వర్క్ షాప్ ప్రస్తుతం టెక్నాలజీ రంగంలో పెరుగుతున్న అవకాశాలను గురించి, కీలకమైన నైపుణ్యాలను విద్యార్థులకు అందిస్తుందని అభిప్రాయ పడ్డారు. ఈ కార్యక్రమంలో ప్రో.వైస్ ఛాన్సలర్లు డా.ఎస్. రమాశ్రీ, డా.ఆదిరెడ్డి రమేష్, విభాగాధిపతి డా.ఎం.వంశీకృష్ణ ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## కొరియర్ ట్రాన్స్పోర్ట్ కార్యాలయాలను తనిఖీ చేసిన సిఐ వైఆర్‌కె



**జగ్గంపేట, మేజర్ న్యూస్ :** కాకినాడ జిల్లా ఎస్పీ జి బిందు మాధవ్ ఐపీఎస్ అన్ని ట్రాన్స్పోర్ట్ ఆఫీసులు, కొరియర్ సర్వీస్ ఆఫీసులు ద్వారా దీపావళి మందులు, ఎక్స్ప్లుజింగ్ మెటీరియల్స్ మరియు ఇతర నిషేధిత పదార్థాలు ట్రాన్స్పోర్టేషన్ జరగకుండా చూడాలని ,క్షుణ్ణంగా చెక్ చేయాలని చెప్పి ఆదేశాలు జారీ చేయడం జరిగిందనీ సి ఐ వై ఆర్ కె తెలిపారు. దానిలో భాగంగా మంగళవారం జగ్గంపేట సి ఐ వై ఆర్ కె శ్రీనివాస్ సిబ్బందితో జగ్గంపేటలోని ట్రాన్స్పోర్ట్ ఆఫీసులు, కొరియర్ ఆఫీసులు చెక్ చేసి వారికి ఎటువంటి దీపావళి మందులు, ఇతర పేలుడు పదార్థాలు , ఇతర నిషేధిత పదార్థాలను ట్రాన్స్పోర్ట్ సర్వీస్ ల ద్వారా కొరియర్స్ ద్వారా రవాణా చేయరాదని అటువంటివి ఏమైనా అనుమానం ఉంటే వెంటనే పోలీసు వారికి తెలియజేయాలని అన్నారు. ఎటువంటి ప్రమాదాలు జరగకుండా సహకరించాలని, ఎటువంటి నిషేధిత పదార్థాలు ట్రాన్స్పోర్టేషన్ జరగకుండా చూడాలని సిఐవైఆర్కే కోరారు.

# వాల్మీకి రామాయణం గొప్ప కావ్యం





**– ఏజెన్సీలో ఘనంగా వాల్మీకి జయంతి**

**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** ప్రపంచంలోనే వాల్మీకి రామాయణం గొప్ప కావ్యమని, ప్రతి వ్యక్తి రామాయణం చదవాలని రంపచోడవరం ఐటీడీఏ ఏపిఓ జనరల్ డి.ఎన్.వి.రమణ అన్నారు. వాల్మీకి జయంతి సందర్భంగా రంపచోడవరం ఐటీడీఏ కార్యాలయం సమావేశపు హాలులో వివిధ శాఖల అధికారులు, సిబ్బందితో వాల్మీకి చిత్రపటానికి ఐటీడీఏ ఏపీఓ జనరల్ డి.ఎన్.వి.రమణ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఐటీడీఏ ఏపిఓ డిఎన్వి రమణ మాట్లాడుతూ వాల్మీకి రామాయణం అనేది గొప్ప గ్రంథం అని, ఈ రామాయణ గ్రంధాన్ని అందరూ చదివి అవగాహన చేసుకుంటే రానున్న తరాల వారికి మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. గోదావరి నదీ తీరాన వాల్మీకి రామాయణం ప్రారంభించి, కొంతకాలం తమిళనాడు రాష్ట్రంలోని రామేశ్వరం చేరుకొని అక్కడ కొంతకాలం రామాయణం రాసి, అదేవిధంగా అక్కడినుండి శ్రీలంక చేరుకొని అక్కడ రామాయణాన్ని పూర్తిచేసి వాల్మీకి మహర్షి చనిపోయారని కొన్ని గ్రంథాలలో తెలుస్తుందన్నారు. వాల్మీకి రామాయణం సుమారు 83 వేల పదాలతో 24 వేల శ్లోకాలు రచించి ఏడు ఖండాలుగా విభజించడం జరిగిందన్నారు. రాముడు దేవుడని వాల్మీకి రామాయణం ద్వారా ప్రపంచానికి తెలిసిందన్నారు. వాల్మీకి రామాయణం చదివి అవగాహన చేసుకుని ఇతరులకు రామాయణం గురించి తెలియజేయాలన్నారు. అదేవిధంగా వివిధ శాఖల అధికారులు, సిబ్బంది వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ డేవిడ్, ఎస్ఓ టి.మార్తమ్మ, సూపర్డెంట్ బి.కిషోర్, ఐటీడీఏ మేనేజర్ బి.రాజు, సీనియర్ అసిస్టెంట్లు వేదవతి, పి.వెంకటేశ్వరరావు, రాజన్, చక్రధర్, పల్లాల భీమ్ రెడ్డి, పల్లాల లక్ష్మిరెడ్డి, సూపర్డెంట్ రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వాల్మీకి పేటలో..ఏజెన్సీలోని గిరిజనులు వాల్మీకి రామాయణాన్ని అవగాహన చేసుకుని రానున్న తరాలవారికి తెలియజేసే బాధ్యత ప్రతి పౌరుడుపై ఉందని రాష్ట్ర ఎస్టీ కమిటీ డైరెక్టర్ గొర్లె దెబోర సునీత, మాజీ శాసనసభ్యులు సీతంశెట్టి వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. స్థానిక వాల్మీకి పేటలో వాల్మీకి జయంతి పురస్కరించుకొని ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఎస్టీ కమిటీ డైరెక్టర్ గొర్లె దేబోర సునీత, మాజీ శాసనసభ్యులు సీతంశెట్టి వెంకటేశ్వరరావు, జిల్లా వాల్మీకి సంఘ అధ్యక్షులు గొర్లె చిన్న నారాయణ రావు హాజరై వాల్మీకి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎస్టీ కమిటీ డైరెక్టర్ సునీత మాట్లాడుతూ ప్రపంచంలో రాముడు దేవుడు అని రామాయణ గ్రంథం ద్వారా తెలియపరిచిన ఏకైక వ్యక్తి వాల్మీకి మహర్షి అని ఆమె అన్నారు. ప్రతి వ్యక్తి రామాయణం చదివి రానున్న తరాల వారికి బాటలు వేసే విధంగా రామాయణాన్ని అవగాహన కల్పించే బాధ్యత మనందరిపై ఉందని ఆమె అన్నారు. మాజీ శాసనసభ్యులు సీతంశెట్టి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ వాల్మీకి రామాయణం ఎన్నో కష్టాలు పడి వాల్మీకి మహర్షి రామాయణాన్ని రచించడం జరిగిందని ఆయన అన్నారు. రామాయణం ప్రతి వ్యక్తి చదవగలిగే గ్రంథం ఒక రామాయణమే అని ఆయన అన్నారు. శ్రీరామచంద్రమూర్తి గురించి సీతామాత గురించి వీరు పడ్డ కష్టాలు ఏ విధంగా అనుభవించారో క్షుణ్ణంగా రామాయణంలో పొందుపరచడం జరిగిందని ఆయన అన్నారు. ఏజెన్సీలోని ప్రతి గిరిజనుడు వాల్మీకి రామాయణాన్ని చదివి ఇతరులకు అవగాహన కల్పించే బాధ్యత మనందరిపై ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమం ఏర్పాటు చేసినటువంటి మాజీ సర్పంచ్ వై.నిరంజనీ దేవికి గొర్లె భవాని శంకర్‌కి, గొర్లె రమాదేవికి, వై.భూచక్రానికి ముందుగా కృతజ్ఞతలు తెలుపుతున్నానని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో పి.శ్రీనివాసరావు, గుడ్ల శ్రీనివాసరావు, నల్లమిల్లి మూలారెడ్డి, గొర్లె శ్రీరామ్ చంద్ వాల్మీకి, గొర్లె మోహన్ చంద్ వాల్మీకి, సుంకరి తులసి దాస్, కోడే రవి కుమార్, బోర్రు మంగా భాయ్, నీలాపు సూరిబాబు, చక్రవర్తి, జి. సత్యనారాయణ, డి.రత్నరాజు, ఆత్మారావు, గణేష్, రాజబాబు, సిహెచ్ సంతోష్ కుమార్, నవీన్, మద్ది కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

## భవిత కేంద్రం నందు ఫిజియోథెరపి సేవలు పరిశీలించిన ఎంఇఓ



పెద్దాపురం, మేజర్ న్యూస్ : పెద్దాపురం పట్టణంలో స్థానిక మహాత్మా గాంధి మున్సిపల్ ప్రైమరీ స్కూల్‌లో సమగ్ర శిక్షా ద్వారా నడపబడుతున్న భవిత కేంద్రం నందు మంగళవారం భవిత, సహిత ఉపాధ్యాయులు దుర్గాప్రసాద్‌రెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులకు ఫిజియోథెరపి సేవలు నిర్వహించారు. దీనిలో భాగంగా మండల విద్యాశాఖాధికారి-2 వి.ఆర్.కె.చౌదరి భవిత కేంద్రం పరిశీలించి మాట్లాడుతూ ఫిజియోథెరపి కేంద్రంలో ప్రతీ మంగళవారం ఉదయం నుండి సాయంత్రం వరకు నిర్వహించబడుతుందని భవిత పిల్లల తల్లితండ్రులు ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. మండలంలోని శారీరక వైకల్యం, మెదడు పక్షవాతం గల దివ్యాంగ పిల్లలకు ఈ భవిత కేంద్రంలో ప్రతీ మంగళవారం జరిగే ఫిజియోథెరపి సేవలను ఉచితంగా అందజేయడం జరుగుతుందని, వాటిని సద్వినియోగం చేసుకోవాలనిన్నారు. ఈ కార్యక్రమంలో భవిత కేంద్రం సహిత ఉపాధ్యాయులు బి.ఆనందరావు, ఫిజియోథెరపిస్ట్ వి.అపర్ణ, మహాత్మా గాంధి స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు కె.పద్మశ్రీ, భవిత విద్యార్థులు మరియు తల్లితండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

## కొమరం భీమ్ ఆశయ సాధనకై ఆదివాసి ప్రజానీకం ఉద్యమించాలి

**కూనవరం, మేజర్ న్యూస్ :** కొమరం భీం ఆశయ సాధనకై నేటి ఆదివాసి యువతరం ఉద్యమించాలని,నీ హక్కుల కోసం పోరాడకపోతే ఆ మహనీయుల త్యాగాలకు విలువ ఉండదని, ఈ సమాజం నిన్ను ప్రతిరోజు అణచివేస్తూనే ఉంటుందని ఆదివాసీ ఉద్యమాలకు ప్రతి ఒక్కరు కదిలి రావాలని ఆదివాసి జెఎసి రాష్ట్ర కార్యదర్శి కుంజా అనిల్ పిలుపునిచ్చారు. కొమరం భీమ్ 85వ వర్ధంతి సందర్భంగా స్థానిక కూనవరం మండలం కోతులగుట్ట గ్రామంలో ఉన్న ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.



అనంతరం సోడే ముత్తయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆదివాసి మెడికల్ అండ్ హెల్త్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు తుష్టి జోగారావు మాట్లాడుతూ,15 ఏళ్ల వయసులోనే అటవీ సిబ్బంది చేసిన దాడిలో తండ్రి మరణించగా కొమరం భీం కుటుంబం కరిమెర ప్రాంతంలోని సర్దార్ పూర్‌కు వలస వెళ్లిందని,అక్కడ నుంచే కొమరం భీమ్ నిజం ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఒక బెబ్బులిలా పోరాడాడని, అతను అడవిని జీవన ఉపాధిగా మలుచుకుని, నిజం నవాబ్ సైనికులకు వ్యతిరేకంగా ఆయుధాలు సేకరించి,ఆసప్ జహీ రాజవాసం కు వ్యతిరేకంగా పోరాడాడని,అలాగే నిజాం ప్రభుత్వం పశువుల కాపర్లపై విధించిన సుంకాలు వ్యతిరేకంగా పోరాడడని,అదేవిదంగా జల్ జంగిల్ జమీన్ నినాదంతో అందరిని ఐక్యం చేస్తూ పోరాటాన్ని సాగించాడని ఈ పోరాటపటిమా ప్రతి ఆదివాసి అలవర్చుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జేఏసీ డివిజన్ నాయకులు మదల.చంటి,ఆదివాసీ ఉపాధ్యాయులు చిచ్చుడి బాబురావు, చిచ్చుడి అప్పారావు, చిచ్చుడి చంద్రరావు, సీత, రాధా,కట్టం రమేష్,సోడే. అర్జున్, బేతి ముత్తయ్య,కరక అర్జున్, కుడియం కామరాజు,తదితరులు పాల్గొన్నారు.

## సూపర్ జిఎస్‌టి - సూపర్ సేవింగ్స్‌పై అవగాహన



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం గూడ్స్ అండ్ సర్వీసెస్ టాక్స్ (జి.ఎస్.టి.) తగ్గిస్తూ ఇటీవల నిర్ణయం తీసుకున్న నేపథ్యంలో జిఎస్‌టి శ్లాబ్‌లు ఎత్తివేయడం, కొన్ని వస్తువులపై శ్లాబ్‌లు తగ్గించడం వల్ల దేశ ప్రజలకు భారీగా ప్రయోజనం, ఆంధ్రప్రదేశ్ ప్రజలకు చేకూరే ప్రయోజనాలను, ఆర్థికంగా వచ్చే లాభాలను సూపర్ జిఎస్‌టి - సూపర్ సేవింగ్స్ పేరుతో మండలంలోని చంద్రమాంపల్లి హైస్కూల్ నందు సోమవారం అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎంపిడిఓ కె.వి.సూర్యనారాయణ మాట్లాడుతూ విద్యార్థులకు వ్యాసరచన మరియు పెయింటింగ్ పోటీలు నిర్వహించడం జరుగుతుందని కావున సూపర్ జిఎస్‌టి - సూపర్ సేవింగ్స్‌పై అవగాహన కలిగించుకుని సద్వినియోగం చేసుకోవాలని ఎంపి డిఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి ఎంపిడిఓ జి.వి.శేఖర్‌రెడ్డి, డివైఇఓ ఈరంకి ప్రభాకర శర్మ, వ్యవసాయ మార్కెట్ కమిటి డైరెక్టర్ రేలంగి వెంకట్రావు, పంచాయతీ సెక్రటరీ కె.షావలి, గ్రామ సచివాలయ సిబ్బంది, హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య పనులు పరిశీలించిన డిప్యూటి ఎంపిడిఓ శేఖర్‌రెడ్డి



పెద్దాపురం, మేజర్ న్యూస్ : పారిశుద్ధ్య పనులు నిర్వహణలో అలసత్వం వహించరాదని పెద్దాపురం మండల డిప్యూటి ఎంపిడిఓ శేఖర్‌రెడ్డి అన్నారు. మెరుగైన పారిశుద్ధ్య నిర్వహణలో భాగంగా తడి-పొడిచెత్త వేరు చేయడంపై మండలంలోని చంద్రమాంపల్లి గ్రామంలో మంగళవారం పారిశుద్ధ్య పనుల నిర్వహణను డిప్యూటి ఎంపిడిఓ శేఖర్‌రెడ్డి పరిశీలించారు. దీనిలో భాగంగా గ్రామంలో పలు వీధులలో పారిశుద్ధ్యపనులు, ఎస్‌డబ్ల్యూపి షెడ్‌ను పరిశీలించి, అనంతరం ఇంటింటి చెత్త సేకరణ పనులు ఆయన పరిశీలించి, ప్రజలను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో డ్రైన్లు, మెయిన్‌రోడ్లులను పరిశీలించి పంచాయతీ సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఇంటి స్థాయిలోనే చెత్త వర్గీకరణ చేయడం వలన గ్రామం శుభ్రంగా, ఆరోగ్యకరంగా మారుతుందని, పరిశుభ్రతలో ప్రతీ ఒక్కరి బాధ్యత అవసరమని, ఆయన తెలిపారు. అలాగే గ్రామాభివృద్ధిలో ప్రజల పాత్ర ఎంతో ముఖ్యమని, ప్రతీఒక్కరూ ముందుకు వస్తే శాశ్వత పరిశుభ్రత సాధ్యమవుతుందని తెలిపారు. దీనిలో భాగంగా గ్రామస్థులకు అవగాహన కల్పించి, పరిశుభ్రతపై చైతన్యం కల్పించారు. అనంతరం ఐవిఆర్ఎస్ కాల్స్‌పై ఆయన ప్రజలకు అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట పంచాయతీ సెక్రటరీ షావలి, పంచాయతీ సిబ్బంది, పారిశుద్ధ్య సిబ్బంది ఉన్నారు.

## వెంకన్న ఆలయంలో పవిత్రోత్సవాలు పూర్తి



**పెరవలి, మేజర్ న్యూస్ :** అన్నవరప్పాడు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో మూడు రోజులపాటు అంగరంగ వైభవంగా జరిగిన పవిత్రోత్సవ కార్యక్రమలు అక్టోబర్ 7వ తేదీ మంగళవారంతో ముగిసాయి. ఈ కార్యక్రమం జరిగిన మూడు రోజులు ఆగమ శాస్త్ర నియమాల ప్రకారం అన్ని క్రతువులను నిర్వహించారు అని ఆలయ కార్యనిర్వహణాధికారి మీసాల రాధాకృష్ణ మేజర్ న్యూస్ కు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి పరిసర గ్రామాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ కార్యక్రమాలను ఆగమ శాస్త్ర ప్రకారము వైభవ్వేత్తంగా నిర్వహించిన శ్రీమాన్ ఖండవల్లి రాజేశ్వర వరప్రసాదాచార్యులు ను గ్రామస్తులు భక్తులు మరియు దేవాలయం సిబ్బంది ఘనంగా సన్మానించారు.